# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జన శ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ — ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 102 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, ఆదివారం - 21 - జూలై - 2024


Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## జగన్‌ను లైట్ తీస్కోండి..! టీడీపీ భేటీలో ఇంట్రస్టింగ్ డిస్కషన్



అమరావతి, జులై 20: ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం దిగిపోయి.. టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రోజుకో ఇష్యూ జరుగుతోంది. ఈ ఇష్యూలపై పార్లమెంట్‌లో తమ గళం వినిపించాలని వైసీపీ భావిస్తోంది. అయితే, వైసీపీని లైట్ తీసుకోవాలని టీడీపీ భావిస్తోంది. వారి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని.. రాష్ట్రం గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి ముందుగా ఆలోచించాలని భావిస్తోంది. శనివారం జరిగిన టీడీపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో వైసీపీపై, ఆ పార్టీ అధినేత జగన్ తీరుపై ఇంట్రస్టింగ్ డిస్కషన్ జరిగింది. ఆ డిస్కషన్ ఏంటి? టీడీపీ ఎంపీలు, ముఖ్య నేతలు వైసీపీ, జగన్ గురించి ఏమన్నారు? ఇంట్రస్టింగ్ కథనం మీకోసం.. జులై 22వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శనివారం నాడు సీఎం చంద్రబాబు నివాసంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ ఎంపీలు, మంత్రులు హాజరయ్యారు. పార్లమెంట్‌లో ఎలా వ్యవహరించాలి, రాష్ట్రానికి ఏం కోరాలి? రాష్ట్రం కోసం ఏం మాట్లాడాలి? వివిధ అంశాలపై చర్చించారు. ఇదే సమయంలో భేటీలో జగన్ అంశంపై కూడా డిస్కషన్ నడిచింది. మంత్రులు, ఎంపీలు సహా ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జగన్ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో


# ఎంపీలతో చంద్రబాబు భేటీ..



అమరావతి: తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ భేటీ అయింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఉడవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ భేటీకి ఎంపీలు, మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చంద్రబాబు చర్చించారు. ఈ నెల 22వ తేదీ నుంచి పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, లేవనెత్తాల్సిన అంశాలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు. పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతా అంశాలైన మిగతా..2లో

- ఈ భేటీకి ఎంపీలు, మంత్రులు పాల్గొన్నారు.
- ఈ నెల 22వ తేదీ నుంచి పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, లేవనెత్తాల్సిన అంశాలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.
- కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు
- అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు.
- నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు.
- జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద రాష్ట్రానికి మెరుగైన సాయంపై మాట్లాడారు

## బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ.. 105కు చేరిన మృతుల సంఖ్య



- ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అంశంపై బంగ్లాదేశ్ లో యువత భగ్గుమంటున్న విషయం
- దేశవ్యాప్తంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి.
- బంగ్లాదేశ్‌లో ఉన్న 245 మంది భారతీయ పౌరులు స్వదేశం తిరిగి వచ్చారు.
- పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటి వరకు 105 మంది మరణించారు.

ధాకా: ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అంశంపై బంగ్లాదేశ్ లో యువత భగ్గుమంటున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. విద్యార్థి నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటి వరకు 105 మంది మరణించారు. మరో వైపు బంగ్లాదేశ్‌లో ఉన్న 245 మంది మిగతా..2లో


# కమ్మ అంటేనే.. అమ్మలాంటి ఆప్యాయత

అమ్మలాంటి ఆప్యాయత కలిగినవారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

కష్టపడటం పదిమందికి సాయం చేయడం కమ్మవారి లక్షణమన్నారు.

జాతీయ స్థాయిలో తెలుగువారు లేని లోటు కనిపిస్తోందని గుర్తుచేశారు.

వివాదంలో ఉన్న 5ఎకరాల కమ్మ సంఘం భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




వివరాలు 2లో..



హైదరాబాద్: కమ్మ అంటేనే కష్టపడే గుణం ఉన్నవారు.. అమ్మలాంటి ఆప్యాయత కలిగినవారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కమ్మవారు నేలను నమ్ముకుని కష్టపడి పనిచేస్తారని అన్నారు. ఎక్కడ సారవంతమైన నేల ఉంటే అక్కడ కమ్మవారు కనిపిస్తారని చెప్పారు. కష్టపడటం పదిమందికి సాయం చేయడం కమ్మవారి లక్షణమన్నారు. కమ్మ గ్లోబల్ సమ్మిట్‌ను ఈరోజు(శనివారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ జరగనుంది. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కమ్మ సామాజికవర్గం తనను ఎంతగానో అభిమానిస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ లైబ్రరీలో చదువుకున్న చదువు, తమను ఉన్నత స్థానంలో నిలబెట్టిందని గుర్తుచేశారు. నాయకత్వానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని వివరించారు. ఎన్టీఆర్ రాజకీయంగా ఎంతోమందికి అవకాశాలు ఇచ్చారని ఉద్ఘాటించారు. దేశంలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంకీర్ణ రాజకీయాల వల్లే ఈరోజు చాలా మందికి రాజకీయ అవకాశాలు వచ్చాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరాన్ని

## రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న వానలు..



2లో

- ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలు
- ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి.
- భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. మిగతా..2లో

## మనం పోరాటం చేయకపోతే ఈ దారుణాలు ఆగవు..

-ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం చెందాయని అన్నారు.

-వినుకొండలో జరిగిన హత్య ఘటన పరాకాష్ట అని అన్నారు.

-ఈ నెల 24న ధర్నా చేసే రోజే వారిని కలిసేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీలకు సూచించారు.

### వైసీపీ ఎంపీలతో వైఎస్ జగన్



వివరాలు 2లో..

ఏపీలో హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని వైసీపీ ఎంపీలకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం వైసీపీ పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన అంశాలపై వైసీపీ లోక్‌సభ, రాజ్యసభకు చెందిన 15 మంది ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం చెందాయని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. మిగతా..2లో

## శ్రీశైలం, పోలవరానికి భారీగా వరదనీరు..



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఆంధ్రప్రదేశ్‌లోని జలాశయాలకు భారీగా వరద నీరు

ఏలూరులోని పోలవరం స్పిల్ వే నుంచి

4,84,022 క్యూసెక్కుల నీరు

విజయవాడ లోని ప్రకాశం బ్యారేజ్ 7 గేట్లు ఎత్తి 7,135 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల

2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన..



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ జరగదని స్పష్టం చేశారు.
- విశాఖ రైల్వే జోన్‌కు భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు
- రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరమని అన్నారు.

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మిగతా..2లో

# కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు పవన్.

ఏపీలో టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి

టీడీపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్.

21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేశారు పవన్.

పవన్ కళ్యాణ్ భద్రతకు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు కీలక హెచ్చరిక జారీ చేశాయి.

ఏపీలో టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు జనసేన అధినేత మిగతా..2లో



2లో

## ఏపీ విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష..



వివరాలు 2లో..

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు.
- వర్షం ప్రభావిత జిల్లాల అధికారులతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై గొట్టిపాటి ఆరా తీశారు.
- వర్షాలు, వరదలతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని, కావున తక్షణం చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

అమరావతి: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, మిగతా..2లో

## రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న వానలు..

(మొదటి పేజి తరువాయి..)

ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం.. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..!

వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీనంగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## మనం పోరాటం చేయకపోతే ఈ దారుణాలు ఆగవు..

(మొదటి పేజి తరువాయి..)

వినుకొండలో జరిగిన హత్య ఘటన పరాకాష్ట అని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై పార్లమెంటు సమావేశాల్లో చర్చకు డిమాండ్ చేయాలని వైసీపీ ఎంపీలకు జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచనలు చేశారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అపాయింట్‌మెంట్లు కోరానని జగన్ తెలిపారు. ఈ నెల 24న ధర్నా చేసే రోజే వారిని కలిసేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీలకు సూచించారు. ధర్నాకు కలిసొచ్చే పార్టీలను పిలవాలన్నారు. మన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికలు పంపించాలని అన్నారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్టపడదని తెలిపారు. రాష్ట్రంలోని హింసాత్మక పరిస్థితులపై అసెంబ్లీ సమావేశాల్లోనూ నిరసన తెలుపుతామని చెప్పారు. కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పోరాటాలు చేయకపోతే ఈ దారుణాలకు అడ్డుకట్ట పడదని అన్నారు.

## శ్రీశైలం, పోలవరానికి భారీగా వరదనీరు..

(మొదటి పేజి తరువాయి..)

అమరావతి : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఆంధ్రప్రదేశ్‌లోని జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఏలూరులోని పోలవరం స్పిల్ వే నుంచి 4,84,022 క్యూసెక్కుల నీరు దిగువకు చేరుతుంది . స్పిల్ వే ఎగువన 30 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇటు విజయవాడ లోని ప్రకాశం బ్యారేజి 7 గేట్లు ఎత్తి 7,135 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కృష్ణ నది నుంచి వస్తున్న నీటితో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం వస్తుంది. జూరాల ప్రాజెక్ట్ నుంచి 82, 398 క్యూసెక్కుల ప్రవాహం వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా 813 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 36.08 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మరోవైపు ఏపీలో నైరుతి రుతుపవనాలు కూడా చురుగ్గా కదులుతున్నాయి. దీని ప్రభావంతో ఏపీలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అల్లూరి, ఏలూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలుకురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లోని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన..

(మొదటి పేజి తరువాయి..)

కీలక ప్రకటన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ జరగదని స్పష్టం చేశారు. విశాఖ రైల్వే జోనుకు భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ సరిగా లేదనే విషయానికే కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ ఏపీకి న్యాయం జరిగేలా ఉంటుందని చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరమని అన్నారు. ఎంపీలకు కొన్ని కొన్ని శాఖలు కేటాయించారని గుర్తుచేశారు. వివిధ స్కీంల వచ్చే కింద కేంద్ర నిధులను ఏపీకి రప్పించే ప్రయత్నం చేస్తామని వివరించారు. గత ఐదేళ్లల్లో కేంద్ర నిధుల్లోనూ అవకతవకలు జరిగాయని కేంద్ర మంత్రులే స్వయంగా సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారని చెప్పారు. కేంద్ర పథకాలకు రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్లు ఇస్తామని ప్రకటించారు. ఏపీలో వెనుకబడిన జిల్లాలు ఉన్న క్రమంలో రాష్ట్రం ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ విషయంలో వెసులుబాటు కల్పించమని కేంద్రాన్ని కోరతామని, కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నామన్నారు. ఈరోజు ఉదయం 3 గంటల నుంచి మైక్రోసాఫ్ట్ ఎర్రర్ సమస్య తొలిగిపోయిందని తెలిపారు. విమాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మాన్యువల్ పద్ధతిలో బోర్డింగ్ పాస్‌లు ఇష్యు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు నుంచి విమానాలన్నీ ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే నడుస్తున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ఎంపీలతో చంద్రబాబు భేటీ..

(మొదటి పేజి తరువాయి..)

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధుల సాధనపై చర్చించారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద రాష్ట్రానికి మెరుగైన సాయంపై మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం తదితర అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఏపీ విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష..

(మొదటి పేజి తరువాయి..)

తెలంగాణ రాష్ట్రాల్లో రెండ్రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులతో అమరావతి నుంచి మంత్రి వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. వర్షం ప్రభావిత జిల్లాల అధికారులతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై గొట్టిపాటి ఆరా తీశారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం, సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బంది సమాయత్తం కావాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రవికుమార్ సూచనలు చేశారు. లంక గ్రామాల ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వర్షాలు, వరదలతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని, కావున తక్షణం చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. వానల దెబ్బకు విద్యుత్ స్తంభాలు నెలకొరిగి ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో వాటిపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే వృక్షాలు నెలకొరిగిన ప్రాంతాల్లోనూ సహాయక చర్యలు వెంటనే ప్రారంభించాలని అధికారులను హుకుం జారీ చేశారు. విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున్న ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి గొట్టిపాటి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. వరదలో చిక్కుకున్న ఏలూరు జిల్లా మాదేపల్లి గ్రామస్థులను కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## కమ్మ అంటేనే.. అమ్మలాంటి ఆప్యాయత

(మొదటి పేజి తరువాయి..)




విశ్వనగరంగా మార్చేందుకు కమ్మవారు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. కమ్మవారిలో ఉన్న నైపుణ్యాలను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. తమకు భేషజాలు లేవని.. తాము కులాన్ని అభిమానిస్తామని.. ఇతర కులాలను గౌరవిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదని.. అది తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ఒక హక్కు అని చెప్పారు. నిరసన తెలపకుండా నియంత్రించాలనుకుంటే.. ఫలితాలు ఎలా ఉంటాయో చూశారని గుర్తుచేశారు. జాతీయ స్థాయిలో తెలుగువారు లేని లోటు కనిపిస్తోందని గుర్తుచేశారు. కుల, మతాలకు అతీతంగా జాతీయ స్థాయిలో రాణించే తెలుగువారిని ప్రోత్సహించాలని చెప్పారు. వివాదంలో ఉన్న 5ఎకరాల కమ్మ సంఘం భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యను పరిష్కరించడంతో పాటు సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పదిమందికి సాయం చేసే కమ్మవారు సహజ గుణాన్ని వీడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

# జగన్‌ను లైట్ తీస్కోండి..! టీడీపీ భేటీలో ఇంట్రస్టింగ్ డిస్కషన్

(మొదటి పేజి తరువాయి..)



తొలుత ఏపీకి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులపై ఈ భేటీలో చర్చించారు. రాష్ట్ర మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంట పెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు పోటీ పడి పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.


జగన్‌పై ఇంట్రస్టింగ్ కామెంట్స్..

వినుకొండ హత్య నేపథ్యంలో ఢిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశం టీడీపీ పార్లమెంటరీ పార్టీలో ప్రస్తావనకు వచ్చింది. అయితే.. జగన్ గురించి, వైసీపీ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు అభిప్రాయం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చిస్తే మేలు జరుగుతుందని ఓ మంత్రి అభిప్రాయపడ్డారు. వీరి అభిప్రాయాలు విన్న సీఎం చంద్రబాబు.. జగన్ వ్యవహారంపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. ఢిల్లీలో జగన్ ఏం చేస్తాడో అనేది ఇప్పుడు ముఖ్యం కాదని.. మనం ఏం చేయాలనేదే ముఖ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ అంశాన్ని వదిలేసి.. రాష్ట్రం గురించి ఆలోచించాలని సూచించారు.

మరికొన్ని అంశాలు..

అంతకు ముందు ఈ భేటీలో.. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవలసిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై ఎంపీలకు కీలక సూచనలు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో మంత్రుల్ని కూడా ఎంపీలకు జతచేశారు సీఎం. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతా అంశాలైన అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధనపై చర్చించారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద రాష్ట్రానికి మెరుగైన సాయంపై చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపైనా చర్చించారు.

# ఏపీలో నామినేట్ పదవుల సందడి.




జులై నెలాఖరులోగా నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని ఏపీలో టాక్ నడుస్తోంది.దీంతో అమరావతి పరిసర ప్రాంతాలు ఆశవహులతో సందడి వాతావరణం కనిపిస్తోంది. దాదాపు వందకు పైగా కార్పొరేషన్లతో పాటు టీటీడీ, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, శ్రీకాళహస్తి వంటి ప్రధాన ఆలయాలకు చైర్మన్‌లను కూడా నియమించే అవకాశాలు ఉన్నాయి. ఐతే ప్రస్తుతం తొలి విడతగా ముఖ్యమైన ఆలయాలతో పాటు 25 ప్రధాన కార్పొరేషన్ చైర్మన్ పదవులను భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది. మిత్రపక్షాలైన బీజేపీ, జనసేన కు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సి రావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా పార్టీకి విధేయులుగా పని చేసిన వారిని గుర్తించడం ముఖ్యమన్నట్లు చంద్రబాబు వ్యవహరిస్తున్నారట. అందుకే నామినేటెడ్ పదవుల పందేరం చంద్రబాబుకి కత్తి మీద సాములా మారిందట. ఈ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేయడం వలన 31 అసెంబ్లీ, 10 ఎంపీ స్థానాలను టీడీపీ కోల్పోయింది. అక్కడ మిత్రపక్షాలకు సహకరించాల్సి రావడంతో సంబంధిత ఇంచార్జ్ లు పోటీ నుంచి తప్పుకోవలసి వచ్చింది. అలా పోటీ నుంచి తప్పుకుని మిత్రపక్షం గెలుపునకు సహకరించిన నేతలకు నామినేట్ పదవుల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు యోచిస్తున్నారు. అదేవిధంగా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్న నేతలకు కూడా ప్రాధాన్యం ఇచ్చేలా జాబితా సిద్ధం చేస్తున్నారు. జులై నెలాఖరుకి భర్తీ చేయనున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులకు లిస్టు రెడీ అవుతోందని టీడీపీ వర్గాల సమాచారం. ఐతే ఇందులో ఎవరిరెవరి పేరు ఉంటుందనే ఉత్కంఠ పార్టీ శ్రేణుల్లో కొనసాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో అధినేత హామీతో పోటీ నుంచి తప్పుకుని ఇప్పుడు పదవి ఆశిస్తున్న సీనియర్లు చాలామంది ఉన్నారు. దేవినేని ఉమా, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, గుంటూరు నగరానికి చెందిన కోవెలమూడి రవీంద్ర, బుద్ధా వెంకన్న, విశాఖ నగరానికి చెందిన గండి బాబ్జీ, కాకినాడ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితరులు ఉన్నారు.అయితే వీరిలో కొందరికి ఎమ్మెల్సీ చేస్తామని హామీ ఇచ్చారు. ఐతే ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటి జనసేనకు కేటాయించగా, ఇంకొకటి కొత్తగా పార్టీలోకి వచ్చిన సి రామచంద్రయ్యకు కేటాయించారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరిన ఇక్బాల్‌తోపాటు గురజాల నియోజకవర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తి వంటి వారు లైన్ లో ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

ఇటు తెలంగాణా, అటు ఆంధ్రా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. రెండు రోజుల నుంచి వాటి ఉధృతి పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు పడుతున్నట్టు వాతావరణ శాఖ చెప్పింది. అల్పపీడనం కాస్త వాయుగుండంగా మారి వర్షాలకు దారి తీస్తుంది. తెలుగు రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఐతే ఆబోయే రెండు రోజుల్లో కూడా రెండు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా రానున్న 24 గంటల్లో ఈ వాయుగుండం తీరం దాటే అవకాశాలు కనిపిస్తున్నాయని.. అప్పటివరకు ఇదే విధంగా వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ లో శనివారం సాయంత్రం ఒక మోస్తారుగా వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

తెలంగాణా, ఆంధ్రాలో రెడ్ అలర్ట్ లోని జిల్లాలు..

తెలంగాణా, ఆంధ్రాలో పడుతున్న ఈ భారీ వర్షాల వల్ల కొన్ని ప్రంతాలకు ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. తెలంగాణాలో కరీమ్నగర్, జయశంకర్ భూపాల పల్లి. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ లో ఉన్నది ఏయే జిల్లాలంటే.. మీ ప్రాంతం ఉందా చెక్ చేసుకోండి..! ఇక ఏపీ లో కూడా 3 రోజుల పాటు ఇలానే భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఏపీలో కృష్ణా, గుంటూరు, ఏలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి సీతరారాజు, బాపట్ల, నద్యాల, నెల్లూరు, పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందట. అంతేకాద్ తీరం వెంట 65 గంటల కి.మీ వేగంతో గాలులు వేస్తున్నాయని ఎవరు వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏదైనా అత్యవసరం ఉంటే తప్ప ఎవరు ప్రజలు బయటకు రావొద్దని వాతావరణ శాఖ వెల్లడించింది. ఏపీలో వర్షాల వల్ల శనివారం స్కూల్స్ కి హాలీడే ఇచ్చిన సంగతి తెలిసిందే.





## కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు పవన్.

(మొదటి పేజి తరువాయి..)



పవన్ కళ్యాణ్. ఓట్లు చీలకకుండా తన పార్టీకి నష్టం జరిగిన కేవలం 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేశారు పవన్. ఇక పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొందగా చంద్రబాబు కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు పవన్. పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు పవన్. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ భద్రతకు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు కీలక హెచ్చరిక జారీ చేశాయి. అప్రమత్తంగా ఉండాలని సూచించాయి కేంద్ర నిఘా వర్గాలు. పవన్ కళ్యాణ్ జాగ్రతగా ఉండాల్సిన అవసరం ఉందని, కొన్ని అవాంఛనీయ గ్రూపులలో పవన్ కళ్యాణ్ గురించిన ప్రస్తావన వచ్చిందని వెల్లడించింది. ఆ గ్రూపులు ఎవరివి అనేది ఇప్పుడు చెప్పలేము అని తెలిపాయి నిఘా వర్గాలు. ఇక పవన్ భద్రతకు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు కీలక సూచన చేసిన నేపథ్యంలో జనసైనికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి పవన్ భద్రతకు ముప్పు ఉన్న నేపథ్యంలో గత డిసెంబర్‌లోనే ఆయనకు భద్రతను పెంచారు. తాజాగా కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక నేపథ్యంలో భద్రతను మరింత పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ.. 105కు చేరిన మృతుల సంఖ్య

(మొదటి పేజి తరువాయి..)



భారతీయ పౌరులు స్వదేశం తిరిగి వచ్చారు. బంగ్లాలో గత మూడు వారాల నుంచి నిరసనలు వెళువెత్తుతున్నాయి. శాంతియుత పరిష్కారం కోసం విద్యార్థులు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించాలని ప్రధాని షేక్ హసీనా తెలిపారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో మరణించిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్‌లలో 30 శాతం కోటా కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అక్కడి వర్సిటీల విద్యార్థులు, ప్రజలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు బుధవారం రెండు బస్సులకు నిప్పు పెట్టారు. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బులెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొన్నిచోట్ల అధికార అవామీ లీగ్ విద్యార్థి సంఘం నాయకులు.. ఆందోళనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణలు జరిగాయి. గురువారం రాంపురా ప్రాంతంలోని టెలివిజన్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో సహా చాలామంది చిక్కుకుపోయారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## డాక్టర్ జాడి రామరాజు నేత



కన్నాయిగూడెం మండలం జూలై 20 జనం రిపోర్టర్ : బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి లో బీజేపీ రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్నాయిగూడెం రైతులకు అందుబాటులో ఉంటేనే ప్రజలకు రైతులకు బ్యాంక్ నుండి రుణాలు తీసుకునే వారికే కానీ చెల్లించే వారికీ అందుబాటులో ఉండడం వలన అనేక సమస్యలు పరిస్కారం అయ్యావకాశాలు ఉంటాయని భారతీయజానాతపార్టీ నాయకులు డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు గతం లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికార్లకు సరైన సౌకర్యం లేకపోవడం బ్యాంక్ నుండి సేవలు అందించడానికి బిల్డింగ్స్ లేకపోవడం వలన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను 1991 నవంబర్ లో ఏటూరునాగారం కు తరలించి కన్నాయిగూడెం మండల ప్రజలకు సేవాలాందిస్తున్నారని అన్నారు కానీ ఇక్కడి నుండి సేవలను అందించడం వలన చాలా మంది ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు బ్యాంకు సేవలకు దూరంగాయ్యారని అన్నారు అదే విదంగా ఈ రోజు కన్నాయిగూడెం పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం కుతరలించి కన్నాయిగూడెం మండల ప్రజలకు రైతులకు సేవలు అందించడానికి అనుకూలమైన బిల్డింగ్స్ రవాణాసౌకర్యం బ్యాంక్ అధికారులు ఉండడానికి అనుకూలమైన అవకాశాలు ఉన్నందున కాబట్టి ఏటూరునాగారం నుండి పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్నాయిగూడెం కు తరలించి అక్కడే రైతులకు సేవాలాందించాలని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు

# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు...

### -ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...

### -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ...



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు, లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

### భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత, ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని, సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు , డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ంబి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సీపీ సూచించారు.

# తీరిన రుణం.. రైతుకు తగ్గిన భారం..!!

### -రైతుల ముఖాలలో చిరునవ్వు చూడడమే తన లక్ష్యం..!!

### -ఏకకాలంలోనే తెలంగాణలో 2 లక్షల రుణమాఫీ..!!

### -కాంగ్రెస్ పార్టీ శ్రేణుల గ్రామాలలో సంబరాలు..!!

### -కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్..!!




వికారాబాద్ జూలై 20 జనం రిపోర్టర్ : నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ. రైతులకు రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి గ్రామాలలో మండలాలలో పాలాభిషేకం చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారని రైతు అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీని అందివ్వడం జరుగుతుందన్నారు రైతు రుణమాఫీతో రైతు కళ్ళల్లో ఆనందం వెల్లువిరిసిందని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు



గ్యారెంటీలను త్వరలో పూర్తిగా అమలు చేయనుందన్నారు గత ప్రభుత్వాలు రైతులను విస్మరించాయన్నారు రైతులకు రుణమాఫీ చేస్తే బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడని వెంటనే హరీష్ రావు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రైతు అభివృద్ధి చెందాలంటే ఆ ఘనత కాంగ్రెస్ తోనే సాధ్యమైతుందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఏకకాలంలోని రెండు లక్షల రుణమాఫీ ప ప్రకటిస్తుండడంతో గ్రామాలలో మండల స్థాయిలో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు గ్రామాలలో తప్ప కాయలు కాల్చి మిఠాయిలు పంచుకుంటూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా రైతుల కోరికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చాలని ఆగస్టు 15 నాటికి పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల కష్టాలు తీరుస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పలరాజు పేటలో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు 46 మందికి వైద్య సేవలు




రాజవొమ్మంగి, జూలై 20 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అప్పలరాజు పేట గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ హెల్త్ క్యాంపులో 46 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు వర్షాలు కారణంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు నివారణ మరియు డయేరియా పట్ల తగు జాగ్రత్తలతో పాటు అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రామారావు,హెచ్ వి లక్ష్మీ,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య,104 డిఇఓ శ్రీనివాస్,పైలెట్ కనకరాజు,ఏఎన్ఎం భవానీ, ఆశాలు,తదితరులు పాల్గొన్నారు

# చిన్న జేసిబి సహాయంతో డ్రైనేజీలలో పూడిక తీత



రాజవొమ్మంగి, జూలై 20 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక పురవీధుల్లో చిన్న జేసిబి సహాయంతో ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ లో కూరుకుపోయిన చెత్తా చెదారాలతో కూడిన వ్యర్థాలను తొలగించి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను క్లీనింగ్ చేయించారు అలాగే ఎడతెరుపు లేని వర్షాలు కారణంగా గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు పలు చోట్ల బ్లీచింగ్ చల్లించారు ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్,మోహన్,యోహాను తదితరులు ఉన్నారు

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పేదలకు భోజనం పంపిణీ



పొదిలి జూలై 20 జనం రిపోర్టర్ : దివ్యాంగు రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనాన్ని పేదలకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మోహన్ మురళి మరియు చంద్రశేఖర్ గార్లు ఈరోజు ఫౌండేషన్ కి 100 మందికి సరిపడా భోజనాన్ని అందడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండేషన్ పొదిలి ప్రధాన కార్యదర్శి రాధా గారి చేతులమీదుగా పొదిలిలోని కాలేజీ రోడ్లోని శ్రీపతి నగర్ లో 100 మంది పేదలకు ఈ భోజనాన్ని అందడం జరిగింది .

# ముంపు గ్రామంలో పర్యటించిన గృహ నిర్మాణాల శాఖ మంత్రి పార్థసారథి ఎమ్మెల్యేలు





వెలేరుపాడుజూలై 20 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా - పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండలం లో పెద్ద వాగు కట్ట తెగడం తో వరద ముంపుకు గురైన గ్రామాలకు అండగా - సహాయం నిమిత్తం... కదిలిన ప్రభుత్వ యంత్రాంగం - మేమున్నాం అంటూ కదిలిన జనసేన 7మండలాల అధ్యక్షులు కూటమి నాయకులు... గత మూడు రోజులగా భారీగా కురుస్తున్న వర్షానికి అతలాకుతలం ఐనా వెళ్ళేరుపాడు మండల ప్రజలకూ... వారి పరిస్థితుల దృష్ట్యా.. పర్యటించిన ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ మంత్రివర్యులు కొలుసు. పార్థసారధి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ సొంగ రోషన్ జూయింట్ కలెక్టర్, ఐటీడిఏ -పి.ఓ మరియు అధికారులు.. పరిస్థిలను తెలుసుకుంటూ పర్యటించారు. మంత్రివర్యులు మాట్లాడుతూ.. పరిస్థితులు చాలా దారుణం ఉన్నాయి వారికీ త్రాగు నీరు - ముడుపుటాల భోజనం తప్పనిసరిగా అందించాలి, అలాగే హెల్త్ పరమైన సహాయం అందించాలి, అలాగే పూర్తిగా ఇల్లు నష్టపోయిన రిపోర్ట్ రెడీ చెయాలనీ... మేము వారికీ ప్రభుత్వం నుండి అందవాల్సి సహాయం చేస్తాము అని తెలిపారు... ఎవరూ భయభ్రాంతులకు గురికాకండి ప్రభుత్వం ఎప్పుడు మీకు తోడు ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

# బేగంపేట్ శివారులో గుడుంబా తయారు సిద్ధంగా ఉన్న 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం....

### 18 లీటర్లు గుడుంబా స్వాధీనం రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు....



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ గ్రామం కంచర చెరువు ప్రాంతం లో గుడుంబా తయారు చేస్తున్నారు అనే పక్కా సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ అధికారుల ఆదేశాల ప్రకారం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏలియా, మహేందర్, కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, సునీల్, రాజేందర్ లు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ సుమారు 1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం గుర్తించడం జరిగింది. అదేవిధంగా 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. గుడుంబా తయారీ చేస్తున్న నిందితుడు బొంతల రమేష్ వయస్సు 40 , బేగంపేట్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని చూసి పారిపోవడం జరిగింది.తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్న 18 లీటర్ల గుడుంబాను రామగిరి పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది.

# విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులై జీవితాలను పాడుచేసుకొవద్దు....

### -గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన....

### -డ్రగ్స్ వద్దు-ప్రాణం ముద్దు.... ఐ సీఐ కృష్ణ ...




రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులై జీవితాలను పాడు చేసుకొవద్దని సీఐ అర్.కృష్ణ అన్నారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా, గాయత్రి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దని, అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు



తీసుకురావాలని తెలియచేసారు. ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ,,రూరల్ ఎస్సై మల్లేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.


# చిన్నారిని ఆశీర్వదించిన కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్




హసన్ పర్తి మండలం జూలై 20 జనం రిపోర్టర్ : హసన్పర్తి పోలీస్ స్టేషన్ జమీందార్ రంగరబోయిన మల్లికార్జున్ మనుమరాలి మొదటి జన్మదినోత్సవ వేడుక కి హాజర్కై చిన్నారి మిశికని ఆశీర్వదించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్ళపెల్లి కుమారస్వామి,భాజపా రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్,డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టేడ సుమన్,భాజపా హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు పర్లపెల్లి రాజుకుమార్ పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం జూలై 20 జనం రిపోర్టర్ : రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గారు అన్నారు శనివారం రోజున హాసన్పర్తి ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్లో లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, లబ్బిదారులకు అందచేసారు హనుమకొండ, కాజీపేట హసన్ పర్తి మరియు 55,56,65,66డివిజన్ పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80 మంది బాధితులకు మంజురైన 28 లక్షల రూపాయల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్బిదారులకు అందచేసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతు ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కిలబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నరసింహారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి మరియు డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు,కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, తోపాటు సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, పోలేపాక అశోక్, మాజీ సర్పంచ్ విజయ్, మండల గ్రామస్థాయిల నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, డివిజన్ల సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు

## బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు...



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : నేరాలు నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పర్యవేక్షణ లో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ , బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ళగురిజాల ఎస్ఐ నరేష్ కుమార్, ఆధ్వర్యంలో ఈరోజు బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్ తో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలు లలో, స్టేషన్ పరిధిలో ఉన్న హెూటళ్లు తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా, ప్రత్యేక నిఘా ఉంటుంది అని దానిలో భాగంగానే శనివారం రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. గంజాయ్, డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుంది, కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటూ మత్తు కోసం అడ్డదారులు తొక్కుతూ జల్సా జీవితం కోసం సులభంగా డబ్బులు సంపాదించాలని, అక్రమ మార్గంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ అమాయక యువతను చెడు మార్గాల వైపు మళ్ళించి, గంజాయి కి బానిసలుగా చేస్తున్నారన్నారు. అలాంటివై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఇట్టి తనిఖీల్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జీఆర్పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు మద్దతుగా మేము సైతం అంటున్న ఏడు మండలాల కూటమి నాయకులు



వెలేరుపాడు జూలై 20 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం ఉన్నటువంటి పేదవాగు ప్రాజెక్ట్ పొంగి పడడంతో ముంపునకు గురైన గ్రామాలను సందర్శించి అక్కడున్న వాళ్ళు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు గ్రామాలను మేము సైతం అంటున్నాడు కూటమి నాయకులు సహాయ చర్యలు పాల్గొన్నారు వరద బాధితులకు మేము సైతం అంటూ సొంత ఖర్చులతో భోజనాలు - బిస్కూట్ పాకెట్స్, త్రాగునీరు అందించిన పోలవరం నియోజకవర్గం 7మండలాల జనసేన అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పోలవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి కూటమి నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు



## చంద్రబాబు, జ్యోతుల నెహ్రూ విజయం తో షిరిడి సాయి బాబాకు మొక్కులు చెల్లించుకున్న నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట సత్యవతి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 20 జనం రిపోర్టర్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని జగ్గంపేట నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గుమ్మల్ల దొడ్డి ఎంపీటీసీ సభ్యురాలు కోట సత్యవతి, గుమ్మడిదొడ్డి గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు కోట సూరిబాబు దంపతులు షిరిడి సాయిబాబాకు మొక్కుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అఖండ విజయం సాధించడం జగ్గంపేట ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ చరిత్రలో కనివిని ఎరుగని మెజార్టీతో విజయం సాధించడంతో షిరిడి వెళ్లి సాయిబాబా వారి దర్శనం చేసుకుని బాబా వారి పాదాల వద్ద ఉంచిన ప్రత్యేక కండువాను బాబా వారి చిత్రపటాన్ని శనివారం జగంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులను బాబా వారి కండువాతో సత్కరించి సాయిబాబా వారి చిత్రపటం బహుకరించారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు శ్రీకృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ వారి కాపు ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి ఆహ్వానం



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జూలై 20 జనం రిపోర్టర్ : స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు శ్రీకృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేదీ కాపు నాయకులు దాసరి రాము ఆధ్వర్యంలో కాపు ప్రజాప్రతిని ఆత్మీయ సమావేశం, ప్రజా ప్రతినిధులందరికీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వాన పత్రం అందించిన స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు తొర్రేటి లక్ష్మీనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొమ్మిడిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరులో కాపు నాయకుడు దాసరి రాము ఆధ్వర్యంలో కాపు ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సత్కార సమావేశం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ ఆహ్వానించడానికి విచ్చేసామని తెలియజేశారు. అనంతరం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కాపు, తెలగ, బలిజి ,ఒంటరి, తూర్పు కాపు, ఉద్యోగ ఉపాధ్యాయ ఫన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు మేడిపల్లి వెంకట వీరభద్ర స్వామి, తిరగట్టి వెంకటరమణ, నాగిశెట్టి సురేష్, జగ్గంపేట పెన్షనర్స్ అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ, ఎం మల్లేశ్వరరావు, గోన చక్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి - ఒమ్మి బిందుమాధవి రఘురామ్

### జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో మండలంలోని పలు సమస్యలును అధికారుల దృష్టికి.



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 20 జనం రిపోర్టర్ : జగ్గంపేట మండలంలోని పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఈరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కోరారు.జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘాల సమావేశంలో రైతాంగానికి ఉపయోగపడే తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు విషయంలో తగు చర్యలు తీసుకొని ఈ పంటకే నీరు అందించాలని కోరారు.జగ్గంపేట ముంపు కు కారణం అవుతున్న వీరమ్మ చెరువు వాలు పూడికతీత పనులు చేపట్టి రిటైనింగ్ వాలు నిర్మాణం చేపట్టాలని కోరారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల రీత్యా రైతాంగం నష్ట పోకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో డయేరియా కేసులు పెద్ద ఎత్తున నమోదు అవుతున్నాయని వైద్య పరంగా తగు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను కోరారు, డయేరియా కు కారణం అవుతున్న త్రాగు నీటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు యస్ అధికారులను కోరారు, పారిశుధ్యం మీద తగు చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ అధికారులను కోరారు. జగ్గంపేట పట్టణంలో జలజీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, జగ్గంపేట మండలానికి త్రాగునీటికి ప్రధాన ఆధారం అయిన బావవరం పంపింగ్ స్కీమ్ కు సంబంధించి విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని దానివలన త్రాగునీటికి ఇబ్బంది అవుతుందని అక్కడ అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.జగ్గంపేట మండలంలో నిర్మాణం మధ్యలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా మెహందీ వేడుకలు



చొప్పదండి, జూలై 20 జనం రిపోర్టర్ : మండలంలోని గీర్వాణి పాఠశాలలో మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులు వివిధ డిజైన్లలో మెహందీ పెట్టుకుని ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతు... .మెహందీ పెట్టుకున్న విద్యార్థుల చేతులు ఎర్రబడి చూపర్లను ఎంతగానో ఆకర్షించాయి. భారతీయ సంప్రదాయం పండుగలో మెహందీ పాత్ర చాలా ముఖ్యమైందని మెహందీ లేకుండా మన భారత దేశంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరు. మన భారత దేశ ఆచారాలపై ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో గీర్వాణి విద్యాసంస్థల్లో విద్యార్థులచే వివిధ డిజైన్లు పెట్టుకున్న మెహందీ మన సంస్కృతి సాంప్రదాయాలకు గుర్తుచేసే వేడుకలు చేయడం సంతోషంగా ఉంద నీ అయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మంత్రి బండి సంజయ్



గంగాధర, జూలై 20 జనం రిపోర్టర్ : బోయినిపల్లి మండలం మర్ల పేట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త నక్క సాయికృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది.సాయికృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 50,000 వేల రూపాయలు అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ గారితో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గ కో కన్వీనర్ ఉదారి నర్సింహ చారి , మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పర్శరాములు ఉపాధ్యక్షులు మారం ఉపేందర్ , ఎస్ సి మోర్చ మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు,బి జె వై ఎమ్ అధ్యక్షులు కొనుకటి హరీష్ , సినియర్ నాయకులు క్యాతం తిరుపతి రెడ్డి , జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,గొట్ల ఐలయ్య, సూదుల సాయి, బూత్ అధ్యక్షులు జంగిటి తిరుపతి తదితరులు కలిసి సాయి కృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

## కార్తికేయ మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, గండేపల్లి,జూలై 20 జనం రిపోర్టర్ : గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు ఓవర్ బ్రిడ్జి సర్వీస్ రోడ్ లో గల కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ లు ప్రారంభించారు.విశిష్ట అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పేదవారు అధికంగా ఉండే మెట్ట ప్రాంతంలో రెండు హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ సేవలు రావడం అభినందనీయమని, శనివారం కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో గైనకాలజీ, పిడియాట్రిక్, సాధారణ వ్యాధుల చికిత్స, పోలిట్రామా, ఆర్థోపెడిక్ వంటి వ్యాధులకు ఆరోగ్యశ్రీ కల్పించి పేదలకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా ముఖ్యంగా డాక్టర్ అవినాష్ తక్కువ ఫీజుతో పేదలకు మెరుగైన వైద్యం అందించి సేవా నిరతని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్య దొర, కార్తికేయ హాస్పిటల్ ఏమ్ డి. కూళ్ల వెంకటరమణ,ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, నీలాద్రి రావు పేట సర్పంచ్ ములంపాక సురేష్ , కార్యదర్శి తరంగిణి ,జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, దొమ్మా శ్రీను, సూరంపాలెం బాలు, కందుల బాబ్జి, కొత్త కొండ బాబు, సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ,సంప్రదాయాల కు ప్రతీక బోనాల పండగ

### కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్



చొప్పదండి,జూలై 20 జనం రిపోర్టర్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలు,పోతరాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పోషకులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేటి రైతు సదస్సును జయప్రదం చేయండి...

### -సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : శనివారం గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్లో జరగబోయే రైతు సదస్సును జయప్రదం చేయాలని, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు బ్రతకడానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించకుండా, గిట్టుబాటు ధర కల్పించకుండా కాలయాపన చేస్తూ, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.. రైతు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కాసిం, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నారెడ్డి, డాక్టర్ గోపీనాథన్, తిరుపతయ్య, ఐఎఫ్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ లతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కనుక రైతులు కార్మికులు కర్షకులు విద్యార్థులు ఉద్యోగులు మేధావులు బుద్ధి జీవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



చొప్పదండి, జూలై 20 జనం రిపోర్టర్ : మండలంలో భూపాలపట్నం గ్రామంలోని యు పి ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన సముద్రాల అంజయ్య స్కూల్ అసిస్టెంట్ సోషల్,మరియు పద్మ స్కూల్ అసిస్టెంట్ హిందీ వీరు బదిలీ పై వెల్తున్న సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సముద్రాల అంజయ్య మాట్లాడుతూ.... పని చేసిన పాఠశాల లో విద్యార్థులను తమ పిల్లలుగా భావించి మంచి క్రమశిక్షణతో ఉన్నతంగా తీర్చి దిద్దడం జరిగిందనీలి తెలిపారు,తమ వంతు సూచనగా అంకిత భావంతో,పట్టుదలతో పని చేస్తే ఇప్పుడున్న పోటీ ప్రపంచంతోలి లిముందుంటామని సభికులకు తెలిపారు.ఇన్ని రోజులు మాకు సహకరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు ,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపుతున్నమని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం డి మొహియుద్దీన్, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,వెంకట రమణ, శ్యాంసుందర్, ఉమాదేవి సుజాత, అశోక్, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ.



పొన్నూరు జూలై 20 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన విద్యార్థి ముత్తుకూరి నరేంద్ర కుమార్‌కు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈయన " డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ప్రొపోర్షనల్ రీసోనంట్ క్రంటోల్డ్ సింగల్ ఫేస్ ఫిఫ్టీన్ లెవల్ ప్యాక్డ్ యూ సెల్ మల్టిలెవల్ ఇన్వర్టర్ పీవీ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మోపిదేవి సుబ్బారావు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం ఎస్‌సీఐ1, స్కోపస్ జర్నల్స్2, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు 2 ప్రచురించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాపొందిన ముత్తుకూరి నరేంద్ర కుమార్‌ను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పండ్లు రొట్టె బిస్కెట్లు పంపిణీ:గణజాల తాతారావు



రాజవొమ్మంగి, జూలై 20 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, రొట్టె, బిస్కెట్లు పంపిణీ చేశారు రేవడి పాలెం గ్రామంలో కేక్ కటింగ్ నిర్వహించి ఎమ్మెల్యే శిరీషా దేవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు వృద్దులకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, పి హెచ్ సి మాజీ చైర్మన్ వాసంశెట్టి గంగాధర్, తెలుగుయువత మండల అధ్యక్షుడు బొరంగి అనుదీప్,చెక్కా పండుబాబు, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం,జడ్డంగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులిమెట్ల వెంకటరమణ,సీనియర్ నాయకులు ఎలిశెట్టి అప్పలరాజు,యువ నాయకులు తెడ్ల రాంబాబు,సాగిన చిన్నమ్ములు,కంటపురెడ్డి వీరబాబు(శ్రీను), గణజాల మల్లిఖార్జున్,మార్పోడి రామచక్రి,తెడ్ల శ్రీకాంత్,జనసేన మండల నాయకులు పోకల మల్లిబాబు,కాకర చినబాబు, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## సిపిఐ యువ నేత పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పుట్టినరోజు సందర్భంగా ఖనిలో నిరుపేదలకు అన్నదానం...

### -తబితా ఆశ్రమంలో సదానందం జన్మదిన వేడుకలు...

### -మద్దెల దినేష్....



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే యువ నేత పేదల పక్షపాతి కా, కర్శక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జన్మదినం సందర్భంగా గోదావరిఖనిలో నిరుపేదలకు, నిరాశ్రయులకు అన్నార్థులకు, అనాధలకు సుమారు రోడ్ల ఇరువైపుల సెదతీరుతున్న 50 మంది కి అన్నదానం, తబితా ఆశ్రమ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం మద్దెల దినేష్, సుద్దాల అనురాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ. చిన్న వయసులోనే పెద్ద పదవి చేపట్టి నిరంతరం తనకున్న పదవికి, తాను నమ్ముకున్న పార్టీకి, క్యాడర్ కు అండగా నిలుస్తూ, ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తు, ముందుకు సాగుతున్నారని, కావున అదే విధంగా నిరుపేదలు, అనాథలు అంటే వారికి వారి కుటుంబ సభ్యులకు ఎనలేని ప్రేమని వారికి ఏదో రకంగా సహాయం చేయడం జరుగుతుందని తన భార్య విజయ , పిల్లల ఆశ్వద్, విధుర్, మాన్విత్ ల పుట్టిన రోజులు కానీ వారి పెళ్లి రోజు అయిన అనాధ ఆశ్రమంలో కానీ నిరుపేదలకు ఏదో ఒక రకంగా సహాయం చేస్తూ, ముందుకు సాగుతున్నారని కావున ముమ్ముందు వారు సిపిఐ పార్టీలో మరింత ఉన్నత స్థాయికి ఎదుగలని, అదే విధంగా పేదవారికి మరింత సహాయ సహకారాలు చేయాలని పేర్కొన్నారు.తాండ్ర సదానందం మాట్లాడుతూ. నిరంతరం పేదల పక్షాన పోరాటం చేయడమే నా ధ్యేయమని, అదేవిధంగా నిరుపేదలకు అనాథ పిల్లలు కు అండగా ఉంటామని తెలిపారు.నా పుట్టిన రోజు సందర్భంగా గోదావరిఖనిలో అన్నదానం, రామగుండం తాబిత ఆశ్రమంలో పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు, అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని సదానందం ఆనందం వ్యక్తం చేశారు.

## ఐ.టి.ఫారాలు అందరికి సకాలంలో అందించి కంపెనీ ఉద్యోగుల చే పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వం కు పంపాలి....

-కాంట్రాక్టు కార్మికుల కు మెరుగైన వైద్యం అందించాలి.....

-ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం...



రామగుండం **జూలై 20 జనం రిపోర్టర్ :** సింగరేణి లో ఆదాయపు పన్ను శాఖ కు పంపెందుకు ఐ.టి.ఫారాలు కార్మికులందరికీ ఇచ్చి, వాటిని కంపెనీ ఉద్యోగుల చే పూర్తి చేసి ఆదాయపు పన్ను శాఖ కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ. ముఖ్యంగా కార్మికులకు ఆదాయపు పన్ను (ఐ.టి.)ఫారాలు యాజమాన్యం కొంత మంది కి మాత్రమే ఇచ్చిందని, మిగతా కార్మికుల కు ఇచ్చి వాటిని గనుల పైన కంపెనీ ఉద్యోగుల చే పూర్తి చేసి సకాలంలో ఆదాయం పన్ను శాఖ కు పంపాలని ఆయన యాజమాన్యం ను డిమాండ్ చేశారు. ఐ.టి ఫారాలు



అందరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా వన్ ఇంక్లైన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు ఏరియా హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్భంగా వారి శిబిరాన్ని సందర్శించి, కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, కార్మికుల ఆరోగ్యాలను కాపాడే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు ఉప్పులేటి తిరుపతి, నేరెళ్ళ తిరుపతి,ఏగోళపు శంకరయ్య పాల్గొన్నారు.

## ఏదదిన్నరా ప్రమాదానికి గురైన కుటుంబానీ కి ఫ్రెండ్స్ చారిటీ సహాయం .




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **జూలై 20 జనం రిపోర్టర్ :** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన మగ్గం ఏసు అనే యువకుడు గత ఏడాదిన్నర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో అతడి కాలు మొత్తం తొలగించడం జరిగింది. దీంతో అప్పటినుంచి అతడు ఏ వృత్తి చేయలేక గృహానికే పరిమితం అయ్యాడు. అతడు ముగ్గురు పిల్లలు, భార్యను పోషించలేని దుస్థితి ఏర్పడింది.విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ చారిటీ సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆ కుటుంబానికి నెలకు సరిపడిగా నిత్యవసర సరుకులు అందజేశారు. దాతలు ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

## పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అత్యవసర సేవలకై హెల్ప్ డెస్క్ ని సంప్రదించండి

-కె.నాగరాజు,మున్సిపల్ కమిషనర్






**జూలై 20 జనం రిపోర్టర్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ కె. నాగరాజు శనివారం రోజున వార్డు ఆఫీసర్లు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు.. ..ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వల్ల పట్టణ ప్రజలు ఆరోగ్యము కాపాడుకొనుటకు ,విషజ్వరాల భారినపడకుండా కాచి చల్లార్చి వడ కట్టిన నీటిని మాత్రమే త్రాగవలెనని,పరిసరాలు శుభ్రముగా ఉంచుకొనగలరని,చెత్త, చెదారము రోడ్డుపైన కాని, మురికి కాలువలలో పడవేయరాదని సూచించారు. శిథిలమైన లేదా పాక్షికంగా శిథిలమైన నివాస గృహాల యందు నివాసం ఉండరాదని,అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించగలరని తెలిపారు.అధిక వర్షాలు కురియు చున్నందున మున్సిపల్ కార్యాలయమునందు అత్యవసర సేవల నిమిత్తం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. అంజయ్య - 9849937171, ఎండీ ఇమ్రాన్ అలీ-7416474845,కె.అమర్-9949471987 లను సంప్రదిం చాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. అంజయ్య, (జూ.అ.), జూ. సహాయకులు కె. శ్రీదర్రెడ్డి, పి. రవీందర్, ఆర్. సుధాకర్, ఎన్.రాజయ్య, టి. లలిత, వార్డు అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక పంటలు సాగు చేసి అభివృద్ధి చెందాలి




హసన్ పర్తి మండలం **జూలై 20 జనం రిపోర్టర్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులు ఆధునిక పంటలు సాగు చేసుకుని. అభివృద్ధి చెందాలని. రైతు మహమ్మద్ రంజాన్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ రంజాన్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా దామెర మండలంలోని సీతారాంపురం గ్రామంలో నాకున్న వ్యవసాయ భూమిలో (ప్రభుత్వ ఆర్థిక సహాయంతో )ఉపాధి హామీ పథకం ద్వారా డ్రాగన్ ఫ్రూట్స్ పండించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య డ్రాగన్ ఫ్రూట్స్ పండించినందుకు తెలంగాణ రాష్ట్రంలో అధిక దిగుబడి పండించి ఉత్తమ రైతుగా నిలువాలని సూచించారు.తెలిపారు అదేవిధంగా అందుకు రైతులు ఆధునిక పంటలు పండ్ల తోటలపై ఆసక్తిని పెంపొందించుకుని అధిక లాభాలు పొందవచ్చని సూచించారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డిఆర్డివోనాగ పద్మజ,అదనపు కలెక్టర్ రాధిక గుప్త, అగ్రికల్చర్ ఆఫీసర్ మధురిమ, ఈ ఆదర్శ రైతు మహమ్మద్ రంజాన్ ను అభినందించారు



# పల్లెల్లో అమెరికాకు చెందిన కోనో కార్పస్...!!

- ప్రభుత్వం నిషేధించిన పల్లెల్లో అందంగా వెళుతున్న కోనో కార్పస్..!!
- అధికారుల నిర్లక్ష్యమా..? ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యమా..?
- ప్రస్తుత కాలంలో రోగల బారిన పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని అమెరికాకు చెందిన( కోనో కార్పస్) చెట్లను పల్లెల్లో తొలగించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న గ్రామ ప్రజలు..!!







వికారాబాద్ **జూలై 20 జనం రిపోర్టర్ :** నవాబుపేట్. నిషేధిత కోనోకార్పస్ మొక్కలు..!! లిఈ మొక్కల ద్వారా శ్వాసకోశ వ్యాధులు.. ఆకులను పశువులు తినవు.. చెట్టుపై పక్షులు వాలవు..!! నవాబు పేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆ చెట్లపై పక్షులు వాలవు! వాటి ఆకులను పశువులు తినవు! కారణం.. అది విష వృక్షం కనక! వాటి పుప్పొడితో శ్వాసకోస వ్యాధులు వస్తాయి! ప్రపంచ దేశాలు ఆ మొక్కను నిషేధించాయి! కానీ, హరిత హారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆ మొక్క లను నాటారు! ఆలస్యంగా గుర్తించి నిషేధించారు. కానీ, తొలగించట్లేదు! మొక్కే కదా అని ఊరుకోకుండా పీకేయడమే తక్షణ పరిష్కారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం ఏయేటికాయేడు అప్రతిహతంగా సాగుతుండగా.. ఆ మహాయజ్ఞంలో విష గుళిక ప్రవేశించింది. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఈ బృహత్కార్యక్రమంలో హాలాహలం ఉప్పొంగేలా చేస్తోంది. ఇక్కడ.. అక్కడ అని కాకుండా.. మహా నగరాలు మొదలు.. గ్రామాలు, తండాల దాకా ఆ ప్రతికూల ప్రభావ కారకం విస్తరించిపోయింది. ఆ విష గుళిక పేరు కోనోకార్పస్. కంబ్రాటేసీ కుటుంబానికి చెందిన ఈ మొక్క ఎందుకూ పనికిరాదు. దీని ఆకులను పశువులు తినవు. పక్షులు ఈ చెట్టుపై వాలవు. కీటకాలు దీని దరిచేరవు. కోనోకార్పస్ నీడలో చివరకు పచ్చిగడ్డి కూడా మొలవదు. భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగించే ఈ మొక్క వేర్లు.. భూమిలోపల అడ్డొచ్చే డ్రైనేజీ వ్యవస్థలను, పైప్లైన్లను, కేబుళ్లను చీల్చుకుని వెళ్తాయి. అన్నింటికీ మించి.. కోనోకార్పస్తో మానవాళికి శ్వాసకోశ వ్యాధుల ముప్పు ఎక్కువ..! ప్రపంచదేశాలు.. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు ఈ మొక్క నిజస్వరూపాన్ని తెలుసుకుని దీని పెంపకంపై ఏనాడో నిషేధాలు విధించాయి. మన రాష్ట్రంలో మాత్రం హరితహారంలో భాగంగా కోనోకార్ప్సను ఇబ్బడిముబ్బడిగా నాటేశారు. 'ఇంతింతై వటుడింతై..' అన్నట్లుగా ఇప్పుడీ విషపు మొక్క గ్రేటర్ నగరాలు మొదలు మారుమూల తండాలు, ఏజెన్సీల్లో కూడా ఏపుగా పెరిగిపోయాయి. ఈ మొక్క ప్రతికూల ప్రభావాలను గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 15న కోనోకార్ప్సపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కూడా హరితహారంలో ఈ మొక్కను నాటొద్దంటూ సర్క్యులర్ జారీ చేశారు. అయినా.. చాలా గ్రామపంచాయతీల్లో వీటిని బేఖాతరు చేస్తూ నాటేశారు. వికారాబాద్ జిల్లా మండలాలలో శంకర్పల్లి తాండూర్ చేవెళ్ల ప్రధాన రహదారుల్లో డివైడర్ల మధ్యలో ఈ మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. హైదరాబాద్ శివారు గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో ఈ మొక్కలు పెద్దసంఖ్యలో ఉండడంతో.. జూలై, ఆగస్టు నెలల్లో హడావుడిగా కాలనీల్లో నవాబుపేట్ మండలంలోని పలు గ్రామాలలో దాతాపూర్ గ్రామపంచాయతీ అధికారులు ఏకంగా తమ పరిధిలోని నవబుపేట్ నుండి దాదాపూర్ గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా అలాగే గంగాడ గ్రామంలో ఏకంగా రెండేసి మూడేసి ఈ మొక్కలను నాటారు.

### ఆరోగ్యానికి ముప్పు

విదేశీ మొక్క అయిన కోనోకార్పస్ మన వాతావరణ సమతౌల్యతను దెబ్బతీస్తుందని వృక్ష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది న ముద్ర తీ ం ప్రాంతాల్లో పెరిగే మడ జాతి మొక్క అని వివరిస్తున్నారు. దీని పుప్పొడి వల్ల అస్తమా, అలర్జీ లాంటి శ్వాసకోశ వ్యాధులు వస్తాయని వివరించారు. పశువులు, పక్షులకు ఉపయోగపడని ఈ చెట్లు జీవ వైవిధ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొవిడ్ బారిన పడి కోలుకున్నవారికీ కోనోకార్పస్ మొక్కలతో ప్రమాదం పొంచి ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఈ మొక్క పెంపకంపై నిషేధం విధించినా.. ఇప్పటికే నాటిన మొక్కలు పెరిగి, పెద్దవయ్యాయి. వీలైనంత తొందరగా ఈ మొక్కలను తొలగించి.. వాటి స్థానంలో దేశీయ మొక్కలు నాటాలని వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

### అమెరికా నుంచి వచ్చిన మొక్క..

కోనోకార్పస్ మొక్క మొదట్లో అమెరికా తీర ప్రాంతాలకే పరిమితమయ్యేది. ముఖ్యంగా ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో మంగ్రూవ్ జాతి మొక్కగా దీన్ని పిలుస్తారు. వేగంగా, ఏపుగా పెరిగి, పచ్చదనంతో అలరిస్తుంది. ఈ మొక్క గల్ఫ్ దేశాల ప్రభుత్వాలను ఆకట్టుకుంది. ఏడారుల నుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుఫాన్లు, వేడి గాలుల నుంచి రక్షణ గోడలా ఉంటాయని అక్కడ విస్తృతంగా నాటారు. ఏడారి దేశాల్లో పచ్చదనం వెల్లివిరిసింది. ఆయా దేశాలను సందర్శించిన మన ప్లాంటేషన్ నిపుణులు.. దీన్ని భారత్కు తీసుకువచ్చారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఈ మొక్క పాతుకుపోయింది.

# వైభవంగా శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ వేడుకలు

-హరినామస్మరణ తో పులకించిన సౌమ్యనాథ ఆలయం

-ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎంఎల్ఏ ఆకే పాటి, పలువురు ప్రముఖులు తరలివచ్చిన భక్తజన సందోహం





నందలూరు, **జూలై 20 జనం రిపోర్టర్ :** శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాడు అత్యంత వైభవంగా ,రమణీయం, కమనీయం రీతిలో సౌమ్య నాధుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి కళ్యాణం కన్నులారా చూడటానికి తరలివచ్చిన అశేష భక్తులకు చూడ ముచ్చటగా సాగింది. కళ్యాణ వేడుకలను తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.



ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ వేదికను అలంకరించారు. ఆలయ అర్చకులు సునీల్ కుమార్ శర్మ బృందం చే శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలకు ఉత్సవమూర్తులను ముస్తాబు చేసి మేళతాళాల మధ్య కళ్యాణ వేదిక పైన ఆశీనులు గావించారు. పండితుల మంత్రోచ్చారణలు, పసుపులేటి శివ శంకర్ ల వ్యాఖ్యానంతో భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయం భక్తి పారవశ్యంతో నిండి పోయింది. ఉదయం అభిజిత్ లగ్నమందు పాంచరాత్ర ఆగమ ప్రకారం కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులు ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మాంగల్య ధారణ ,ముత్యాల తలంబ్రాలు క్రతువులను నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, మేడా విజయ శేఖర్ రెడ్డి, టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్ బాబు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. వారందరినీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### కళ్యాణానికి హాజరైన ప్రముఖులు

శ్రీ సౌమ్య నాధుని కళ్యాణ మహోత్సవానికి ఆర్టీసీ మాజీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాజంపేట ఆర్డిఓ రమణ రావు, డి.ఎస్.పి వి ఎన్ కే చైతన్య, ప్రముఖ నటుడు, దర్శకులు తోట వేణుగోపాల్, జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్, గీతాంజలి విద్య సంస్థల అధినేత రమణ, శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రీ చంద్రనాథ్, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్, టిడిపి నాయకులు పల్లె సుబ్రహ్మణ్యం, గంట వాసుదేవయ్య, జంగం శెట్టి సుబ్బయ్య, చక్రాల రామసుబ్బన్న లు హాజరయ్యారు. వీరిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దవరం గోపిరెడ్డి, గీతాల నరసింహారెడ్డి, ఇబ్బు, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి ,ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, ఆనాల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అన్న ప్రసాదం

శ్రీ సౌమ్యనాధుడి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వీఎన్కే చైతన్య, మన్నూరు సిఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు వేపగుంట సాంరాజ్ ఆధ్వర్యంలో స్కౌట్ సభ్యులు భక్తులకు సేవలు అందించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి



మాడవీధుల్లో విహరించారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి గజ వాహనంపై మాడావీదులలో ఊరేగారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సూపరిండెంట్ హనుమంతు, ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం వైభవంగా రథోత్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రథం పై శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్య నాధుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## అబద్ధాలు ప్రచారం చేయటంలో బిజెపి దిట్ట

-రుణమాఫీ మీద అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి

-పద్మాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



కరీంనగర్, **జూలై 20 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీపై,మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులతో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బీజేపీ నాయకులు కొడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తున్నారు.. మా ప్రభుత్వంపై, మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల్లో తప్పులు వెతుకుతున్నారు.ఆయన మాట తప్పని వ్యక్తి.విద్యార్థి దశ నుండి కష్టపడి ఎదిగి నాయకుడయ్యాడనీ అన్నారు. అబద్ధాలు ప్రచారం చేయటంలో బిజెపి దిట్ట,రుణమాఫీ మీద అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి.రైతుల జోలికి వస్తే బిజెపి నేతలకు బుద్ధి చెప్తాం.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీతో 75% రైతులు లబ్ది పొందనున్నారని పొన్నం ప్రభాకర్ అన్న మాటలను వక్రీకరిస్తున్నారు.రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారా...?రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడలేక పోతున్నారా..మీలాగా నల్ల చట్టాలు తేనందుకు కళ్ళలో మంట పుడుతుందా..నరేంద్ర మోడీ చచ్చిన నల్ల చట్టాలను తెచ్చి ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్న మీరా..రైతుల గురించి మాట్లాడేది..అప్పుడు రైతులపై కర్కశత్వం చూపి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న బిజెపి నేతలను ప్రజలు నమ్మరు.గతం నుండి నేటి వరకు కేంద్రంలో మరియు 18 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేయకుండా వేల కోట్లు అప్పులు చేసిన వారిని ఈ దేశం నుండి సాగనంపారు .రైతుల ఆశీర్వాదంతో రాబోయే కాలంలో మా నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రధాని కానున్నారు.ఉచిత బస్సు, ఉచిత కరెంటు 500 లకే సిలిండర్ అందిస్తామన్న గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేస్తున్నాము.రైతుల ముఖాల్లో సంతోషం చూస్తుంటే తట్టుకోలేక దృష్టి మరలించే ప్రయత్నం చేస్తున్నారు.9 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా ఉన్న బండి సంజయ్ కేవలం రైల్వే బ్రిడ్జి నిర్మాణానికే పరిమితమయ్యారు.ఎన్ని కష్టాలు ఎదురైనా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.మీతోనే ముక్కు నేలకు రాయిస్తాం.లక్ష రుణమాఫీకి నిన్న మొదటి అడుగు పడింది.ఆగస్టు 15 లోపు రెండు లక్షలు చేసి చూపిస్తాం.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమం కోరుకునే పార్టీ, కమలం కండువా తీసి చూస్తే రైతుల సంబరాలు కనిపిస్తాయి.విమర్శించే ముందు 6000 కోట్ల పైచిలుకు రైతుల అకౌంట్లో వేసాం కనీసం కృతజ్ఞత చెప్పే తెలివి లేదా అని ఆయన ప్రశ్నించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్,నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజు కుమార్, కనకా రెడ్డి, జూపాక సుదర్శన్, చింతల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 లక్షల రూపాయలతో ప్రధాన డ్రైనేజీ కాలువల పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **జూలై 20 జనం రిపోర్టర్ :** నందిగామ పట్టణంలో అన్ని ప్రధాన డ్రైనేజీల సమస్యలు ఉన్న ప్రాంతాలలో కాలువల పూడిక తీతా కార్యక్రమములో భాగంగా ఐదవ వార్డ్ బాబు జగజీవన్ రామ్ బిల్డింగు వద్ద ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శనివారం నాడు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్కసారి కూడా కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టలేదు.పట్టణంలో మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పట్టణం అంతటా ఎత్తు పల్లాలతో ఎక్కడికక్కడ వర్షపు నీరు, మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు, పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు పట్టణం అంతటా ప్రబలకుండా ఉండడానికి ముందస్తుగానే అధికారులను అప్రమత్తం చేసి ఈ పూడిక తీత పనులను ఈ రోజు ప్రారంభించడం జరిగినది.



అధికారులు ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ప్రజల ఆర్యోగ్య దృష్ట్యా ఈ పనుల నిమ్మిత్తం మునిసిపల్ సాధారణ నిధుల నుంచి 18 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రజానీకం మాపై పెట్టుకున్న నమ్మకాన్ని సాకారం చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అని ఈ సందర్భంగా ఆమె తెలియజేసారు.

## కొయ్యలగూడెంలో చౌక ధర బియ్యం కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం జూలై 20 జనం రిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం.. చౌక ధరకు బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం కొయ్యలగూడెం లో ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్వాలిటీ మైంటైన్ చెయ్యాలని మర్చెంట్స్ని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల అధ్యక్షులు తోట రవి , టౌన్ నాయకులు, కూటమి నాయకులు,రైస్ మిల్- రైస్ మర్చెంట్స్, కిరాణా మర్చెంట్స్ పాల్గొన్నారు అలాగే కొద్ది రోజుల క్రితం శాస్త్ర చికిత్స చేయించుకున్నటిడిపి సీనియర్ నాయకులు మేకల ప్రసాద్ పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు కూటమి నాయకులు మేకల ప్రసాద్ త్వరగా కోలుకోవాలని పార్టీకి ఆయన విలువైన సేవలు అందించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు



## గురుపౌర్ణమి వేడుకలకు సాయి బాబా ఆలయం సర్వంసిద్ధం



రాజవొమ్మంగి, జూలై 20 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సాయిబాబా ఆలయం ఆదివారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు వేకువజామున నుంచి బాబా వారికి ప్రత్యేక పూజలు పాలాభిషేకం పుష్పాభిషేకం తదితరులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు తొలిత శనివారం గ్రామ పురవీధుల్లో బాబా వారిని కోలాట నృత్యాలతో భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహిస్తారు ఈ ఊరేగింపులో స్థానిక ఉపాధ్యాయులు నానాజీ మాష్టారు బాబా వారికి వెండి వస్తువును బహుకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కొత్తూరి మహేష్



చొప్పదండి, జూలై 20 జనం రిపోర్టర్ : చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గాన్ని ఏర్పాటు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.మార్కెట్ చైర్మన్ గా కొత్తూరి మహేష్ తండ్రి అంజయ్య నియమితులయ్యారు.మహేష్ మాట్లాడుతూ....నా నియమకాని సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే సత్యం లకు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెలియజేస్తున్నానని అన్నారు.

## నాగబాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



నందలూరు జూలై 20 జనం రిపోర్టర్ : మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లో జనసేన పార్టీ పొలిటికల్ సభ్యులు మరియు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ స్థాయిలో పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేయాలని, గ్రామ గ్రామాన మరింత విస్తరింప చేయాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం ఇరువురు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.


## పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం కొత్త పల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ...

### బిమక్కాన్ సింగ్ సేవ సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్ ....



రామగుండం జూలై 20 జనం రిపోర్టర్ : శనివారం పాలకుర్తి మండల కొత్తపల్లి గ్రామంలో లో మక్కాన్ సింగ్ సేవ సంఘం ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషిన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. అనంతరం మక్కాన్ సింగ్ సేవ సంగం చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం, అదే క్రమంలో శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. పంట రుణమాఫీ రైతుల ఇచ్చిన మాట నెరవేర్చుకుంటున్నాం రైతన్నలంతా కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు రాజ్యం, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రగరంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా నేటి నుండి రైతులకు పంట రుణమాఫీ అమలు ప్రక్రియలు కొనసాగుతుందని, ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ అందజేస్తామని రైతన్నలంతా ఎలాంటి దిగులు పడాల్సిన అవసరం లేదు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ఈ కార్యక్రమం లో పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ విధానాల వల్లే జమ్మూ కాశ్మీర్‌కి ఈ పరిస్థితి.. దోడా ఘటనపై రాహుల్..



జమ్మూ కాశ్మీర్ దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు జవాన్లు మరణించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. వారికి నివాళులు అర్పించిన రాహుల్, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "ఈరోజు, జమ్మూ కాశ్మీర్‌లో మరో ఉగ్రవాద ఎన్‌కౌంటర్‌లో మా సైనికులు అమరులయ్యారు. అమరవీరులకు నా వినయపూర్వకమైన నివాళులర్పిస్తున్నాను మరియు మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని మంగళవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో జరుగుతున్న దాడులు విచారకరమని, ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్లో దయనీయ పరిస్థితికి బీజేపీ తప్పుడు విధానాలే కారణమని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంపై పరోక్షంగా ప్రస్తావించారు. పదేపదే భద్రతా లోపాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, దేశభక్తి కలిగిన ప్రతీ భారతీయుడి డిమాండ్ అని ఆయన అన్నారు. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రతిపక్షాలు రాజకీయ ఐక్యతను ప్రదర్శించాలని చెప్పారు. ఈ విషాద సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా యావత్ దేశం ఒక్కతాటిపైకి రావాలని కోరారు. దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు మరణించారు. ఉగ్రవాదుల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన ఆర్మీ,

# రైతులకు ఎరువుల బరువు ..!



రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న కేంద్ర ప్రభుత్వం రెట్టింపు సంగతి పక్కనబెడితే పలు రాష్ట్రాల రైతుల ఆదాయం గణనీయంగా తగ్గినట్టు స్టాండింగ్ కమిటీ నివేదిక సమర్పించింది. "2022 మార్చిలో విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం 2015-16-2018-19 మధ్య కొన్ని రాష్ట్రాల్లో రైతుల ఆదాయం పడిపోయింది. జార?ండ్‌లో రైతుల ఆదాయం నెలకు రూ.7,068 నుంచి రూ.4,895కి, మధ్యప్రదేశ్‌లో రూ.8,339కి రూ.9,740 నుంచి రూ.9,877కి, నాగాలాండ్‌లో రూ.11,428 నుంచి రూ.9,877కి, ఒడిశాలో రూ.5,274 నుంచి రూ.5,112కి తగ్గాయి" ఆదాయం రెట్టింపు ముచ్చట దేవుడెరుగు కానీ రైతుల పెట్టుబడి వ్యయాన్ని రెట్టింపు చేసిందనేది ప్రభుత్వ వ్యవసాయ విధానాలను పరిశీలిస్తే మనకు అవగతం అవుతుంది. సబ్సిడీలతో, రుణమాఫీలతో కార్పొరేట్ వ్యవస్థకు వంతపాడుతూ దేశానికి వెన్నుముకై నిలిచిన రైతులపై ఎరువుల భారం వేస్తూ కేంద్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది. "రైతు పండించిన పంటలకు కల్పించే మద్దతు ధరకు, ఎరువుల ధరకు పొంతన లేకుండానే 2022 సంవత్సరంలో ఎరువుల ధరలు 50 శాతం పెంచి రైతాంగాన్ని ఒక్కసారిగా అగాథంలో నెట్టిన కేంద్ర ప్రభుత్వం దీనికి కుంటి సాకుగా అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ముడి సరుకు ధరలు పెరిగినట్లు చెబుతోంది. ముడి సరుకు ధరలు పెరిగితే వాటిని భరించాల్సిన కేంద్రం ఆ భారాన్ని రైతులపై మోపుతూ వారి నడ్డిని విరుస్తూ మళ్లీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాననడం చూస్తుంటే, హత్య చేసినోడే హంతకుడి కోసం వెతికినట్లు ఉందని రైతులు వాపోతున్నారు..

### రైతు నడ్డి విరిచే చర్యలు

గడిచిన పదేండ్ల కాలంలో కేంద్రం గుడ్డిగా ఎరువుల ధరలను పెంచుతూ యూరియా, డీఏపీ వినియోగాన్ని తగ్గించేలా ప్రచారం చేయమని రాష్ట్రాలకు చెబుతోంది. రైతులు ఎక్కువగా వాడే 28.28.0 ఎరువు ధరను 50 శాతం, పోటాష్ ధరను 100 శాతానికి పైగా పెంచేశారు. 2021 ఏడాది చివర్లోని 90 రోజుల్లోనే ఈ ఎరువుల ధరలు 970 నుండి 1700 రూపాయలకు పెరగడం శోచనీయం. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాడు మరి నేడు ఎంవోపి, కాంప్లెక్స్ ఎరువు ధరలు ఏ విధంగా పెరిగాయనేది ఒకసారి పరిశీలిద్దాం 2014-15లో కాంప్లెక్స్ ఎరువుల ధర 50 కేజీలకు 890-1210 రూపాయల మధ్య ఉండగా అది 2024-25 సంవత్సరం వచ్చేసరికి ఏకంగా 1700-1900 రూపాయలకు పెంచింది. ఈ విధంగా పంటలకు ఇచ్చే మద్దతు ధరలకు, పెంచుతున్న ఎరువుల ధరలకు పొంతన లేకపోవడంతో చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితికి వస్తున్నారు..

### ఎరువుల సబ్సిడీకి మంగళం

ప్రభుత్వాలు దశాబ్దాల నుండి ఎరువులపై కొనసాగించిన రాయితీ విధానాన్ని తుంగలో తొక్కుతూ సేంద్రియ సాగును ప్రోత్సహించే 'పీఎం ప్రణామ్' సాకుతో ఈ ఆర్థిక సంవత్సరం ఎరువుల సబ్సిడీలో కేంద్రం 22.25 శాతం కోత పెట్టింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై సబ్సిడీ రూ.2.54 లక్షల కోట్లు ఉండగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఎరువులపై ఇస్తున్న రాయితీని రూ.1.75 లక్షల కోట్లకు తగ్గిస్తున్నట్టు ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలిపారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీని తగ్గిస్తుండడంతో అకస్మాత్తుగా ఎరువుల ధరలు భారీగా పెరిగి అంతంత మాత్రంగా ఉన్న రైతుల జేబుపై కన్నేసింది.

### సబ్సిడీని కొనసాగించాలి

ఎరువుల ధరలను పెంచడం మూలనా రైతులకు తీరని నష్టం జరుగుతుంది. ఎరువుల ధరలను చిన్న, సన్నకారు రైతులకు అందుబాటు ధరలోకి తీసుకొచ్చి, అదనంగా మోపుతున్న జీఎస్టీ సుంకాన్ని రద్దు చేసి అన్నదాతపై అదనపు భారాన్ని మోపకుండా చూడాల్సిన అనివార్య బాధ్యతను కేంద్రం గుర్తెరగాలి. ఎరువుల ముడి సరుకులపై అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన ధరలను కేంద్రమే భరించి.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎరువుల సబ్సిడీ విధానాన్ని రైతుల సంక్షేమ దృష్ట్యా కొనసాగించాలి. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కేంద్రం తీసుకొచ్చిన ప్రణామ్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. దాన్ని సాకుగా చూపి ఎరువులపై సబ్సిడీని వెనక్కి తీసుకోవడం ఉత్తమ చర్య కాదు .. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న కేంద్రం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలి.. కేంద్రం పెంచిన ఎరువుల ధరలను వెనక్కి తీసుకొవాలి. రైతు బతుకే దేశానికి అన్నం మెతుకు. జై కిసాన్ నినాదాన్ని, నినాదంగానే భావిస్తున్న కేంద్రం అది నినాదం కాదు ప్రభుత్వం బాధ్యత అని గుర్తించాలి..

# సింగరేణిలో నయా రూల్స్

గతంలో గనుల్లో ఏమైనా ప్రమాదాలు, పొరపాట్లు జరిగితే అలా ఎందుకు జరిగిందో తెలుసుకునేందుకు యాజమాన్యం విచారణ జరిపేది. కానీ ఇప్పుడు సింగరేణి యాజమాన్యం రెండు కొత్త చట్టాలను తీసుకొచ్చింది. దీని ప్రకారం, కార్మికులు, ఏదైనా పొరపాటు చేస్తే ఎల్లో, రెడ్ కార్డులు మంజూరు చేస్తారు. దీని ప్రకారం వారిపై చర్యలుంటాయి. అయితే సింగరేణి, ఈ చట్టాన్ని గుర్తింపు కలిగిన, ప్రాతినిధ్య సంఘాలతో యాజమాన్యం చర్చలు జరపకుండానే అమలు చేసింది. ఎల్లో, రెడ్ కార్డుల పేరుతో తీసుకొచ్చిన ఈ కొత్త సర్కులర్ల పేరుతో కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది.

### ఇకపై విచారణలు ఉండవు..

బొగ్గు గనిలో కార్మికుడు తప్పు చేసినా, నిబంధనలు ఉల్లంఘించినా మొదట ఎల్లో కార్డు పేరుతో కార్మికుడి సెల్ ఫోన్‌కు మెసేజ్ పంపిస్తారు. ఇలా రెండు, మూడు సార్లు ఎల్లో కార్డు మెసేజ్ తర్వాత రెడ్ కార్డ్ మెసేజ్ వస్తుంది. ఆ తరువాత కార్మికుడిపై యాజమాన్యం చర్యలకు సిద్ధం చేస్తారు. ఇక కార్మికుడికి సంజాయిషీ ఇచ్చుకునే పరిస్థితి ఉండదు. సెల్ ఫోన్‌కు ఎల్లోకార్డు మెసేజ్ వస్తే... శిక్ష అనుభవించటానికి కార్మికులు సిద్ధంగా ఉండాల్సిందే. గతంలో వలే కార్మికుడు గనిలో తప్పు చేస్తే విచారణ జరిపి, తప్పు చేసినట్టు నిరూపణ అయితే, మొదట చార్జిషీట్ ఇచ్చేవారు లేకపోతే మరో చర్య తీసుకునేవారు. కొన్నిసార్లు డీజీఎం.ఎస్. విచారణలు కూడా జరిగేవి. ప్రస్తుతం నూతన చట్టం ప్రకారం ఇలాంటి విచారణలకు యాజమాన్యం స్వస్తి పలికింది.

### మానసికంగా వారిని హింసిస్తూ..

సింగరేణిలో పనిచేసే కార్మికులు ఎక్కువ మంది నిరక్షరాస్యులే. సెల్ ఫోన్‌లో మెసేజీలు చదువుకోవటం రాకపోయినా... అక్షరాస్యులైతే ఒక్కొక్కసారి మెసేజీలు చూసుకోకపోతే యాజమాన్యం చర్యలు తీసుకునే వరకు కార్మికుడికి విషయం తెలియని పరిస్థితి నెలకొంది. పనిస్థలాల్లో సరైన సౌకర్యాలు కల్పించకుండా, రక్షణ పరికరాలు అందించకుండా, తప్పు చేసిన కార్మికుడిపై ఎల్లో, రెడ్ కార్డులు తీసుకురావడంపై కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉత్పత్తి, ఉత్పాదకతే లక్ష్యంగా సింగరేణి సంస్థ ముందుకు సాగుతూ... కార్మికులపై నల్ల చట్టాలను అమలు చేస్తూ... మానసికంగా వారిని హింసిస్తున్నదని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. తాజాగా యాజమాన్యం అమలు చేస్తున్న నూతన సర్క్యులర్లతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. భూపాలపల్లి ఏరియాలో కేవలం ఒక నెలలోనే 34 మందికి రెడ్, ఎల్లో కార్డులు జారీ చేశారంటే...మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఎంతమందికి జారీ చేసే ఉంటారో తెలియడం లేదు. పరిస్థితి తీవ్రంగా ఉంది.

### కార్మిక సంఘాల్లో ఐక్యత లోపించడంతో..

కార్మికులకు సక్రమంగా బూట్లు, హెల్మెట్లు తదితర రక్షణ పరికరాలు సకాలంలో అందించడం లేదని, కాలం చెల్లిన యంత్రాలతో పనులు చేస్తున్నామని కార్మికులు వాపోతున్నారు. ఇలాంటప్పుడు ప్రమాదాలు జరగకుండా ఎలా ఉంటాయి దానికి కార్మికుడిని బాధ్యుడిని చేయటం ఎంతవరకు సమంజసం అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల ప్రమోషన్లు, ఆర్థిక ప్రయోజనాల కోసం కార్మికులను బలి పశువులు చేస్తున్నారు. రెడ్ కార్డు అందుకున్న ఉద్యోగికి చార్జిషీట్‌తో పాటు సస్పెన్షన్, ఇంక్రిమెంట్‌లో కోత, చివరకు డిస్మిస్ వంటి తీవ్రమైన క్రమశిక్షణ చర్యలకు యాజమాన్యం సిద్ధమవుతున్నది. ఏఐటీయూసీ, ఐఎన్ టీయూసీ సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని టీబీజీఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి ఆరోపిస్తున్నారు. వెంటనే ఎల్లో, రెడ్ కార్డు విధానాన్ని రద్దు చేయాలనీ, లేకపోతే టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### ఇవి ఏమైనా గేమ్‌లా..

కార్మికుడు, అధికారి తప్పులు చేస్తే స్టాండింగ్ ఆర్డర్స్, మైన్స్ యాక్టులు, డిసిఎంఎస్ విచారణలు అనేక పద్ధతులు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ఎల్లో, రెడ్ కార్డుల పద్ధతులు తీసుకురావటం ఏంటి ఇదేమైనా ఫుట్ బాల్, హాకీ గేమ్‌లా తమాషాగా ఉందా? ఒకవేళ ఎక్కడైనా తప్పు జరిగితే సంబంధిత కార్మికుడికి ముందు చార్జిషీట్ ఇవ్వాలి. ప్రాథమిక విచారణ జరపాలి. ఇలాంటి చట్టాలన్ని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ చేతకానితనం అనైక్యత వల్లే యాజమాన్యం ఇలాంటి కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నది.వెంటనే ఈ దుర్మార్గపు చట్ట చర్యలు ఆపాలి. ఈ విషయమై సింగరేణి సీఎండీ తగిన చర్యలు తీసుకోవాలి. మరి కార్మికుల ఈ న్యాయమైన కోర్కెల విషయంలో యాజమాన్యం ఏ చర్యతీసుకుంటుందో వేచిచూడాలి.

# ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతే...





పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా గల చైనా లాంటి దేశంలో అమ్మాయిలు లేకపోవడంతో 30 మిలియన్ల మంది బ్రహ్మచారులుగా మిగిలిపోయినట్లు 2021 మే14న ఆ దేశ జనాభా లెక్కలు విడుదల సందర్భంగా పెళ్లికాని ప్రసాదులు వివరాలను ప్రకటించారు. సగటున ఈ దేశంలో 111 మంది పురుషులు ఉంటే కేవలం 100 మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చైనాలో తల్లిదండ్రులు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరించడం, అబ్బాయిలనే ఇష్టపడే తీరు కారణంగా ఆడబిడ్డల సంఖ్య అక్కడ గణనీయంగా తగ్గుతుంది. ఆ దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లల పట్ల విముఖత కారణంగా విపరీత పరిణామాలు జరుగుతున్నాయనే వార్తలు వెలువడుతున్నాయి.ఆడపిల్లల కొరతతో ఇతర దేశాల నుండి బాలికలను అక్రమ రవాణా చేయడం , పొరుగు దేశాల నుండి అమ్మాయిలను కొనుగోలు చేసి అనైతిక కార్యక్రమాలు చేసే పరిస్థితి దాపురించింది.

అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో మహిళల సంఖ్య తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది. రానురాను లింగ నిష్పత్తిలో వస్తున్న వ్యత్యాసం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. గత దశాబ్దకాలం పైగా అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వివాహం కాని బ్రహ్మచారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గడంపై జనాభాలో చైతన్యం రాకపోతే భవిష్యత్‌లో వివాహ వ్యవస్థే కాదు, సామాజిక సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఆడపిల్ల పుడితే సహించలేని తత్వంతో భ్రూణ హత్యలకు పాల్పడటం, ఒకే బిడ్డ విధానానికి తల్లిదండ్రులు మొగ్గుచూపడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో బిడ్డలు కనడంపై ఆచితూచి ముందుకు వెళ్లడం లాంటి కారణాలు అమ్మాయిల కొరతకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

### అమ్మాయిల కొరతతో..

"ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి " అని గతంలో పెద్దలు పిల్లలు పెళ్లీడుకు వచ్చిన సమయంలో చెప్పిన మాట. కానీ ప్రస్తుత తరుణంలో అనేక దేశాల్లో పెళ్లి వయస్సు మూడు పదుల నుండి నాలుగు పదులు దాటుతున్నా అమ్మాయిల కొరతతో

### ఉత్తరాది సంబంధాలకు వేట

మన దేశంలో కూడా ఆడపిల్లల పట్ల కొన్ని వర్గాల్లో ఉన్న అహేతుకమైన భావనతో నేడు లింగ నిష్పత్తిలో యువతుల సంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది. ఈ వ్యత్యాసం కారణంగానే దేశంలోని పలు రాష్ట్రాల్లోని యువకులకు అమ్మాయిలు దొరక్కపోవడంతో వివాహాలు జరగడం లేదు. ఒక అంచనా ప్రకారం 1000 మంది యువకులు ఉంటే కేవలం 928 మంది మాత్రమే యువతులు ఉన్నారు . దీంతో అమ్మాయిలు దొరక్క పెళ్లిళ్లు కాకపోవడంతో బ్రహ్మచారుల సంఖ్య పెరిగిపోతుంది. తమిళనాడులో అగ్రవర్ణ కులమైన బ్రాహ్మణ సామాజికవర్గంలో అమ్మాయిలు దొరక్క 40 వేల మంది యువకులకు ఉత్తరాది రాష్ట్రాల్లో సంబంధాలు వెతుకుతున్నారు . పెళ్లి సంబంధాల కోసం మా తరపున ప్రత్యేక ఉద్యమం చేపట్టామని అక్కడి బ్రాహ్మణ సంఘాలు నాయకులు ప్రకటించిన సందర్భాలను చూసాం. గుజరాత్ లో బలమైన పటేళ్ల సామాజికవర్గంలో ముఖ్యంగా కద్వా పటేళ్ల వర్గంలో స్త్రీ , పురుష నిష్పత్తిలో వ్యత్యాసం అనేక సమస్యలను సృష్టిస్తుంది. పటేళ్లలో కొంతమంది ఇతర ప్రాంతాలకు చెందిన అమ్మాయిలను ఎదురుకట్నం ఇచ్చి మరీ వివాహాలను చేసుకుంటున్నారు.

### అమ్మాయి దొరికితే చాలు..

తెలుగు రాష్ట్రాల్లో కూడా అమ్మాయి సంఖ్య తగ్గడంతో చాలామంది యువకులకు వివాహాలు జరగడం లేదు. ముఖ్యంగా బ్రాహ్మణ, వైశ్య , క్షత్రియ , కాపు సామాజివర్గాల్లో యువతుల సంఖ్య తగ్గడంతో బ్రహ్మచారులు పెరిగిపోతున్నారు. గతంలో సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, శాఖలు అంటూ చెప్పుకొచ్చే ఆయా సామాజిక వర్గాల వారు అన్నిటినీ బ్రేక్ చేసి అబ్బాయిలకు అమ్మాయి దొరికితే చాలు పెళ్లిచేద్దాం అనే పరిస్థితికి వచ్చారు. అమ్మాయిల కొరతతో ఎదురవుతున్న పరిస్థితులపై సమాజంలో మార్పు రావలసిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ఆడబిడ్డల ఆవశ్యకతపై ఎంత చైతన్యం తీసుకొస్తున్నా సమాజంలో మార్పు రాకపోతే ఫలితాలు అందే అవకాశం లేదు . భ్రూణ హత్యలను అరికట్టడంతో పాటు తల్లిదండ్రుల్లో అవగాహన రావల్సిన అవసరం ఉంది. ఒకే బిడ్డ చాలు అనే భావన వీడాల్సిన సమయం ఆసన్నమైంది. దైనందిక జీవితంలో యవతీయువకులకు పెరుగుతున్న ఒత్తిడి పిల్లలు పుట్టకపోవడానికి కారణాలను అన్వేషించుకోవాల్సిన అవసరం కూడా ఉంది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే ప్రపంచవ్యాప్తంగా లింగనిష్పత్తిలో వచ్చే వ్యత్యాసం కారణంగా ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గి దుష్ఫలితాలు తలెత్తే అవకాశాలున్నాయి.

# భయపడిపోయిన పులివెందుల పిల్లి!



జగన్‌ని అతని దండుపాళ్యం బ్యాచ్ అందరూ పులివెందుల పులి అని అంటూ ఆకాశానికి ఎత్తేస్తారు గానీ, జగన్ పులివెందుల పులి కాదు.. పులివెందుల పిల్లిపిల్ల అనే విషయం క్లియర్‌గా అర్థమైపోయింది. శుక్రవారం నాడు జగన్ వినుకొండ వెళ్ళి మృతుడు రషీద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సమయంలో ఎదురుగా వున్న వాళ్ళు కూర్చున్న మంచం లాంటిది విరిగిపోయి భళ్ళుమని సౌండ్ వచ్చింది. ఆ సౌండ్ విని జగన్ భయపడిపోయాడు. ఓ క్షణంపాటు అయోమయం చూపు చూశాడు. తన మీద ఏదైనా ఎటాక్ జరిగిందా అన్నట్టుగా షేక్ అయ్యాడు. ఆ తర్వాత అసలు విషయాన్ని అర్థం చేసుకుని తమాయించుకున్నాడు. జగన్ పిరికివాడని తెలుసుగానీ, ఆ విషయాన్ని మరీ ఇలా ప్రత్యక్షంగా చూడ్డమే చాలా కామెడీగా అనిపించింది. పులి.. పులి.. అని భజన చేయించుకోవడం వల్ల పిలి పులి అయిపోదు. 'పులి' అంటే ఎలా వుంటుందో చంద్రబాబుని చూస్తే అర్థమవుతుంది. అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేలినప్పుడు, రక్తసిక్తమైపోయిన చంద్రబాబు వ్యవహరించిన తీరు వుంది చూశారా.. అది పులి అంటే.. అంతేగానీ, చిన్న శబ్దానికే గత్తరపడిపోయేవాళ్ళని పులి అనడం కాదు.. పిల్లి అనాలన్నా కూడా ఇబ్బందికరంగానే వుంటుంది.

# తెలంగాణలో రైతు రుణమాఫీపై కొత్త మెలిక



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయాన్ని తీసుకున్నారు. రైతు రుణ మాఫీకి సంబంధించిన నిర్ణయం అది. పంట రుణాల మాఫీ విషయంలో చివరి నిమిషంలో కొత్త మెలిక పెట్టినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దాన్ని ఇంకా ముందుకు జరిపింది. 18వ తేదీ నాడే తొలి విడత నిధులను మంజూరు చేసింది. అర్హులైన రైతులందరికీ లక్ష రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. దీనికి సంబంధించిన నిధులనూ విడుదల చేసింది. అదే సమయంలో- రుణ మాఫీ నిధులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం ఓ కొత్త నిబంధనను తెరమీదికి తీసుకొచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నిబంధనను దృష్టిలో పెట్టుకుని మలి విడతలో ఆగస్టు 15వ తేదీ లోపు విడుదల చేయదలిచిన పంట రుణాల మాఫీ నిధులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెబుతున్నారు. ఆ నిబంధన- ప్రీ ఆడిట్ విధానం. పంట రుణాల మాఫీపై ప్రీ ఆడిట్ నిర్వహించాలని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాజాగా నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఆడిట్ పూర్తయిన తరువాతే రుణ మాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని భావిస్తోన్నట్లు సమాచారం. దీని కోసం సుమారు 16,000 మంది రైతుల బ్యాంకు ఖాతాలను పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా రైతులు.. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణ మొత్తంలో అసలు కంటే వడ్డీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించడమే దీనికి కారణమని అంటున్నారు. అలాంటి ఖాతాలు ఎన్ని ఉన్నాయనే విషయంపై ప్రీ ఆడిట్ నిర్వహించాలని, అది పూర్తయిన తరువాతే రుణ మాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు.

# రెండు రోజులపాటు ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు



హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక సూచన చేసింది. తెలంగాణలోని 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. మరో రెండు రోజులపాటు ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అదేవిధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను కూడా భారీ వర్షం ముంచెత్తే అవకాశం ఉందంటూ పేర్కొన్నది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. రెండు నుంచి మూడు రోజులపాటు భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

కమ్మ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు అరెస్ట్‌పై కేసీఆర్ ఆనాడు..

అయితే, ఇప్పటికే ఈ పది జిల్లాలో ఎడతెరిపి లేకుండా నిన్నటి నుంచి వర్షం కురుస్తూనే ఉన్నది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. నేడు సాయంత్రం హైదరాబాద్‌తోపాటు పరిసర జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ సూచన చేసింది. వాతావరణ శాఖ తాజా ప్రకటనతో జీహెచ్ఎంసీ అప్రమత్తమయ్యింది. వర్షం కురిస్తే ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలంటూ సిబ్బందిని ఆదేశించింది.

# హైదరాబాద్ వాసులకు శుభవార్త.. !



హైదరాబాద్ కు ఎంతో మంది ఉపాధి కోసం వస్తుంటారు. దీంతో పట్నం భారీగా అభివృద్ధి చెందింది. జనాభా వాహనాలు పెరగడంతో రోడ్లు ఇరుకుగా మారి ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో జీహెచ్ఎంసీ, ప్రభుత్వం సిటీలో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మిస్తోంది. తాజాగా జంక్షన్ల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా జీహెచ్ఎంసీచర్యలు చేపట్టింది. అదే సమయంలో రహదారిలో వాహనాల ద్వారా ప్రమాదాల నివారణకు సమర్థవంతంగా వాహన కదలికలను నిశితంగా పరిశీలించనుంది. చాలా దేశాల్లో రోడ్డు ప్రమాదాలు 40 నుంచి 60 శాతం వరకు జంక్షన్లలో జరుగుతున్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ లో జంక్షన్ల సుందరీకరణ, వాహనాలను క్రమబద్ధీకరించడం, పాదచారులకు ప్రమాదాలు జరగకుండా నిరోధించడం కోసం జీహెచ్ఎంస ప్రధాన లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తోంది. వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా అక్కడక్కడ ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న జంక్షన్ల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. అందుకే సర్కిల్ పరిధిలో గల ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి, ప్రమాదాలను అరికట్టేందుకు 7.8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 107 జంక్షన్ల అభివృద్ధికి జీహెచ్ఎంసీ చర్యలు చేపట్టింది. జీహెచ్ఎంసీలో 107 జంక్షన్ల అభివృద్ధిలో భాగంగా ప్రమాదాలు అరికట్టేందుకు సిగ్నల్ ఏర్పాటు, పాదచారుల ప్రమదాలు జరుగకుండా ఫుట్ పాత్ నిర్మాణంతో పాటు వాహనదారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా చేపట్టేందుకు ప్రతిపాదించినప్పటికి కొన్ని స్థల ప్రభావం వలన మరికొన్ని ఫెడిబులిటీ లేకపోవడం, లేదా క్యాన్సల్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 31 జంక్షన్లు పూర్తి చేయగా 13 జంక్షన్ లు వివిధ అభివృద్ధి దశలో ఉన్నాయి. 17 జంక్షన్లు పరిపాలన మంజూరు కావాల్సి ఉంది. 16 జంక్షన్లలో పనులు స్టార్ట్ చేయాల్సి ఉన్నవి. 8 టెండర్ దశలో ఉన్నాయి. మరో 8 భూసేకరణ చేయాల్సి ఉంది.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శనివారం సమావేశమయ్యారు. రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర నేతలు పాల్గొన్నారు. నిరుద్యోగులపై పెట్టిన కేసులు, పార్టీ ఫిరాయింపుల అంశం, ప్రోటోకాల్ ఉల్లంఘన, రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పుడు తుంగలో తొక్కారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగులపై కేసులు, దాడులు జరుగుతున్నాయని.. హైదరాబాద్‌లో ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు. మొదటి సంవత్సరంలో రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ ఊసే లేదని అన్నారు. గతంలో భర్తీ చేసిన 30,000 ఉద్యోగాలు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించినవని తెలిపారు. సిటీ సెంటర్ లైబ్రరీలో ఉన్న విద్యార్థులను ఈడ్చుకొచ్చి అరెస్టులు చేశారన్నారు. 'రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ ఖననంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. పార్టీ ఫిరాయింపులపై ఆయనకు ఫిర్యాదు చేశాం. భయపెట్టి పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. తేదీలతో సహా గవర్నర్‌కు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేశాం. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి మరో పార్టీ గుర్తుపై ఎంపీగా పోటీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని వివరించాం. ఈ రెండు అంశాలపై గవర్నర్‌కు సుదీర్ఘంగా మా అభ్యర్థన వినిపించాం. హోమ్ శాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని గవర్నర్ చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడుతానని తెలిపారు. ఎమ్మెల్యేలపై ప్రోటోకాల్ ఉల్లంఘన కూడా జరుగుతుంది. మాలో ఎవరికి కూడా నియోజకవర్గాల్లో గౌరవం దక్కడం లేదు. దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలందరినీ, ప్రభుత్వ పెద్దలందరినీ కూడా కలుస్తాం. రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కుతుంది. అవసరమైతే రాష్ట్రపతిని కూడా కలిసి ఈ విషయంపై వివరిస్తాం. కాళేశ్వరంలో జరిగిన చిన్నతప్పి దాన్ని భూతద్దంలో పెట్టి చూపెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూపెట్టింది. త్వరలో కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డను సందర్శిస్తాం' అని తెలిపారు

# అక్కడ గేట్లు ఎత్తివేత- శ్రీశైలానికి వరద



కర్ణాటక సహా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాల వల్ల కృష్ణానది జలకళను సంతరించుకుంది. వరదనీటితో పోటెత్తుతోంది. భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గరిష్ఠస్థాయి నీటిమట్టాన్ని అందుకుంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తోన్న విషయం తెలిసిందే. దీని ప్రభావంతో అటు గోదావరి, ఇటు కృష్ణానదికి వరద పోటుకు గురయ్యాయి. భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కృష్ణా ఉపనదులు ఘటప్రభ, మలప్రభ, భీమా, తుంగ, భద్ర సైతం పొంగిపొర్లుతున్నాయి. కర్ణాటకలోని ఉత్తర కన్నడ, బెళగావి, హావేరి, విజయపురా, బాగల్‌కోటె, కలబురగి, బళ్లారి.. వంటి జిల్లాల్లో అతి భారీగా వర్షాలు కురుస్తోన్నాయి. ఆయా ప్రాంతాలన్నీ కూడా కృష్ణా బేసిన్ పరిధిలోకి వచ్చేవే. అటు మహారాష్ట్రలోనూ కృష్ణా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి. ఫలితంగా కృష్ణానది ఉరకలేస్తోంది. కర్ణాటకలో దీనిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఆలమట్టి, నారాయణ్‌పూర్ ప్రాజెక్టులు గరిష్ఠ నీటి మట్టానికి చేరుకున్నాయి. దీనితో రెండు రోజుల కిందటే వాటి గేట్లను ఎత్తివేశారు కర్ణాటక జలవనరుల అధికారులు. లక్షకు పైగా క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీని ప్రభావం తెలంగాణపై పడింది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరుకుంటోంది. జూరాల ఇన్‌ఫ్లో 65,000 క్యూసెక్కులుగా రికార్డయింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ స్థాయి నీటి మట్టం 318.51 అడుగులు.. ప్రస్తుతం 317 అడుగుల నీటిమట్టం అందుకుంది. ఈ కొద్దిరోజుల్లోనే ఆరు టీఎంసీలకు పైగా వరదనీరు జూరాలకు వచ్చి చేరింది. దీనితో అధికారులు ఈ తెల్లవారు జామున జూరాల ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. మొత్తం అయిదు గేట్లను ఎత్తివేసి 56,865 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మరోవంక- జల విద్యుత్ కేంద్రానికి పని చెప్పారు. 365 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేపట్టినట్లు తెలంగాణ జెన్‌కో వెల్లడించింది.

# ఏపీలో స్కూళ్లకు సెలవులు



రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తుతున్నాయి. మూడు రోజుల నుంచి కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో సాధారణ వర్షాలు కురుస్తున్నాయి. రాజమండ్రి వద్ద గోదావరి ఉగ్ర రూపాన్ని సంతరించుకుంది. వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారడంతో జోరుగా వానలు కురుస్తున్నాయి. పూరీ సమీపంలో వాయుగుండం తీరం దాటే అవకాశం ఉండటంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, ప్రకాశం, నంద్యాల, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో వర్షాలు పడతాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## రంగంలోకి దిగిన విపత్తుల నిర్వహణ సంస్థ

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, బాపట్ల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, పల్నాడు, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతోపాటు వర్షాలు కురవనున్నాయి. వర్షాల ప్రభావంతో కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సహాయక చర్యల కోసం బృందాలను రాష్ట్ర విపత్తులు, నిర్వహణ సంస్థ రంగంలోకి దింపింది.

## పొంగుతున్న వాగులు, వంకలు

లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తుండటంతో ప్రజలెవరూ కాల్వలు, వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని అధికారులు సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం సూచనల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులు నివేదికలు తెప్పించుకుంటూ స్థానిక అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధవళేశ్వరం బ్యారేజీలోకి వరదనీరు భారీగా చేరుతోంది. విజయవాడలోని లోతట్టు ప్రాంతాలన్నీ నీటమునిగాయి. విశాఖపట్నంలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడినప్పటికీ ఎవరికీ గాయాలు కాలేదు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.

# బిల్కిస్ బానో కేసులో బెయిల్ పిటిషన్ కొట్టివేత




బిల్కిస్ బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు దోషులు తమకు రెమిషన్ (శిక్ష తగ్గింపు) ఆదేశాలు వచ్చేవరకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా సుప్రీంకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. శుక్రవారం దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఇది పూర్తిగా తప్పుడు పిటిషన్ అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్‌కి ఎలా అప్పీల్ చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో దోషులు రాధేశ్యామ్ భగవాన్ దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ.. తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. దాస్ షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో మతపరమైన అల్లర్లు పెద్ద ఎత్తున జరిగిన విషయం తెలిసిందే. ఆ అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది దోషులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా దోషులు శిక్ష అనుభవిస్తున్నారు. అయితే వీరికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ (శిక్ష తగ్గింపు) మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత ధర్మాసనం గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. వారి విడుదల చెల్లదని జనవరి 8న కీలక తీర్పు వెలువరించింది. దోషులు రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

# మచ్చుమర్రి బాధితులకు రూ.10లక్షలు పరిహారం

మచ్చుమర్రిలో బాలిక అదృశ్యమై రోజులు గడుస్తున్నా ఫలితం లేదు. ఆమెను చంపి నదిలో పడేశామని హంతకులు ఒప్పుకున్నా.. గాలింపులో మృతదేహం కూడా కనపడలేదు. ఈ ఘోరం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్షం పరామర్శించింది. పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనపడటంతో ఇద్దరు అధికారులపై వేటు పడింది. ఈ దశలో ప్రభుత్వం నష్టనివారణ చర్యలకు దిగింది. ఆ కుటుంబానికి రూ.10లక్షల పరిహారం చెక్కు అందించింది.

## నాటకీయ పరిణామాలు..

బాధిత కుటుంబాన్ని కలిసేందుకు మైనార్టీ మంత్రి ఫరూఖ్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వస్తున్నారని తెలియడంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఓ దశలో వారిని కలిసేందుకు బాధిత కుటుంబ సభ్యులు ఇష్టపడలేదు. స్థానికులు కూడా మంత్రులు, అధికారుల్ని ఘెరావ్ చేసే పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. స్థానికులకు నచ్చజెప్పారు. మంత్రులు ఆ కుటుంబం వద్దకు వెళ్లి పరామర్శించారు. రూ.10లక్షల పరిహారంతోపాటు, వారు నివశిస్తున్న ఇంటికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. బాలిక తల్లికి ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు. బాలిక సోదరిని గురుకుల పాఠశాలలో చదివించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు మంత్రులు. బాలిక మృతదేహం ఆచూకీ లభ్యమయ్యే వరకు గాలింపు చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఏపీలో జరుగుతున్న వరుస దారుణాలు రాష్ట్రంలో శాంతి భద్రతల తాజా పరిస్థితి అద్దం పడుతున్నాయని ప్రతిపక్షం తీవ్ర విమర్శలు చేస్తోంది.

# భారీ వర్షాలకు గోదావరి పొంగి పొర్లుతోంది.

మేడిగడ్డ బ్యారేజీ నిండు కుండలా మారింది. ప్రతిసారీ వరదలప్పుడు ఇదే జరుగుతుంది. కానీ ఈసారి ఈ వరద చాలా ప్రత్యేకం అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు అని అభివర్ణిస్తున్నారు. మేడిగడ్డపై ఇప్పటి వరకు జరిగిన దుష్ప్రచారాలన్నీ పటాపంచలయ్యాయని అంటున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సత్యం ఎప్పుడూ గెలుస్తుందని ట్వీట్ వేశారు. త్వరలో మేడిగడ్డను సందర్శిస్తామన్నారాయన. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ మేడిగడ్డ పిల్లర్ కుంగిపోయిన ఘటన సంచలనంగా మారింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టే కొట్టుకుపోతుందన్నట్టుగా వార్తలొచ్చాయి. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ ఖండించింది. ఇదంతా తప్పుడు ప్రచారం అన్నది. మరమ్మతు చేస్తే సరిపోయేదానికి కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రచారం ఆపలేదు. చివరకు మేడిగడ్డ వ్యవహారం కూడా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసిందనే అంచనాలున్నాయి. అయితే ఎన్నికల వేల రాద్ధాంతం చేసిన కాంగ్రెస్, ప్రభుత్వం లోకి వచ్చాక మాత్రం మేడిగడ్డపై తాత్సారం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. మరమ్మతులకోసం కమిటీలు వేశారు కానీ పనులు మొదలు కాలేదు. ఈలోగా గోదావరికి వరద వచ్చింది. మేడిగడ్డ నిండుకుండలా మారింది. పిల్లర్ కుంగిందని అన్నారే కానీ, దానివల్ల ఎలాంటి ప్రమాదం లేదని తేలిపోయింది. దీంతో బీఆర్ఎస్ ఎదురుదాడి మొదలు పెట్టింది. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని అర్థం చేసుకోవాలని అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ కుల్లుని, కుతంత్రాలను కడిగేస్తూ లక్షల క్యూసెక్కుల వరద నీరు నేడు మేడిగడ్డ వద్ద ప్రవహిస్తోందని చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార, సజీవ జలధార అని అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. మేడిగడ్డ సామర్థ్యం ఏంటో తెలిసిందని, త్వరలో ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్తామని కేటీఆర్ ట్వీట్ వేశారు.

# ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు బదిలీ

విద్యార్థుల నుంచి బదిలీ సర్టిఫికెట్లు అడగవద్దని అన్ని పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని పాఠశాల విద్యాశాఖను హైకోర్టు ఆదేశించింది. కరోనా విపత్తు సమయంలో, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఫీజు చెల్లించలేక ఇతర పాఠశాలల్లో చేరారు. ఇందుకోసంట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ కోరగా.. ట్యూషన్ ఫీజు బకాయిలు సహా కారణాలు చూపుతూ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ నిరాకరించినట్లు ఫిర్యాదు అందింది. దీంతో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ ధ్రువపత్రాలు లేకుండానే విద్యార్థులను చేర్చుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ లీగల్ డిఫెన్స్ అసోసియేషన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు సింగిల్ జడ్జి విచారిస్తూ.. ఇతర పాఠశాలల్లో చేరాలనుకునే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాలలకు బదిలీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆ దరఖాస్తులు అందిన వారం రోజుల్లోగా సంబంధిత విద్యార్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ అందజేయాలని ఆదేశించారు. అలాగే ఏ కారణం చేతనైనా ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ ఇవ్వలేమని కొట్టిపారేయకూడదు. ప్రత్యామ్నాయ సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరించే ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ ఉత్తర్వులపై తమిళనాడు ప్రభుత్వం అప్పీలు చేసింది. ఈ వ్యాజ్యాన్ని విచారించిన న్యాయమూర్తులు ఎస్ఎం సుబ్రమణ్యం, న్యాయమూర్తులు సి.కుమరప్పన్‌లతో కూడిన ధర్మాసనం జారీ చేసిన ఉత్తర్వులు: 'దీనికి సంబంధించి సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వులు రద్దు. రీప్లేస్‌మెంట్ సర్టిఫికేట్ విద్యార్థి యొక్క వ్యక్తిగత పత్రం కాబట్టి, రీప్లేస్‌మెంట్ సర్టిఫికేట్ జారీ చేసేటప్పుడు విద్యార్థి 'ఫీజు బకాయి' లేదా 'ఆలస్య చెల్లింపు' అని పేర్కొనడం ద్వారా మానసికంగా ప్రభావితం చేయకూడదు. బదిలీ ధృవీకరణ పత్రం అనేది విద్యార్థులను ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు చేర్చడానికి ఒక పత్రం మరియు తల్లిదండ్రుల నుండి ఫీజు బకాయిలను వసూలు చేసే సాధనం కాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ తప్పనిసరి కానందున, తమిళనాడు ప్రభుత్వం మూడు నెలల్లోగా సంబంధిత నిబంధనలలో తగిన సవరణ చేయాలి. అలాగే తమిళనాడులోని అన్ని పాఠశాలలకు ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను బదిలీ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు సర్క్యులర్ జారీ చేయాలి. రీప్లేస్‌మెంట్ సర్టిఫికెట్లలో ఫీజు బకాయిలను పేర్కొన్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న వానలు..



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం.. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..!

వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీనంగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## అమెరికాకు సీఎం రేవంత్..షెడ్యూల్ ఇదే



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశంసలు కురిపించారు. రైతుల రుణమాఫీ చేయడాన్ని హర్షించారు. రైతు రుణమాఫీ వరం చరిత్ర గర్వించే రోజు అని తెలిపారు. రైతు కళ్లల్లో ఆనందం తిరిగి తీసుకువచ్చే క్షణమని వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. 15 ఏళ్ల క్రితం ఒకే దఫాలో దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసి అన్నదాత పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల నిబద్ధత చూపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. మళ్లీ ఆ తర్వాత రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని చేసి చూపించిందని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల ఆలోచన, ఆదర్శాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్నికల వేళ చేసిన వాగ్దానం సాకారమైన రోజు అని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించిన వైఎస్ షర్మిల అదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రైతుల తలసరి అప్పుల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రతి రైతుపై రూ. 2,45,554 రూపాయల రుణం ప్రతి రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతున్నదని వివరించారు. గడిచిన దశాబ్ద కాలంలో కరువు, తుఫాన్‌లతో మరో వైపు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కార్లు నిర్లక్ష్యంతో కర్షకులందరూ తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్న కూటమి ప్రభుత్వం కేంద్రం సాయంతో ఎందుకు రైతు రుణమాఫీ చేయడం లేదని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీని తప్పకుండా అమలు చేసేవారిమని వివరించారు. రైతు రుణమాఫీ చేసి అన్ని విధాల చితికిపోయిన రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నామని ట్వీట్ చేశారు. ఇది చాయిస్ కాకూడదని, బాధ్యత అనుకోవాలని సూచించారు.

## మనం పోరాటం చేయకపోతే ఈ దారుణాలు ఆగవు..




ఏపీలో హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని వైసీపీ ఎంపీలకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం వైసీపీ పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన అంశాలపై వైసీపీ లోక్‌సభ, రాజ్యసభకు చెందిన 15 మంది ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం చెందాయని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వినుకొండలో జరిగిన హత్య ఘటన పరాకాష్ట అని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై పార్లమెంటు సమావేశాల్లో చర్చకు డిమాండ్ చేయాలని వైసీపీ ఎంపీలకు జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచనలు చేశారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అపాయింట్‌మెంట్లు కోరానని జగన్ తెలిపారు. ఈ నెల 24న ధర్నా చేసే రోజే వారిని కలిసేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీలకు సూచించారు. ధర్నాకు కలిసొచ్చే పార్టీలను పిలవాలన్నారు. మన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికలు పంపించాలని అన్నారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్టపడదని తెలిపారు. రాష్ట్రంలోని హింసాత్మక పరిస్థితులపై అసెంబ్లీ సమావేశాల్లోనూ నిరసన తెలుపుతామని చెప్పారు. కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పోరాటాలు చేయకపోతే ఈ దారుణాలకు అడ్డుకట్ట పడదని అన్నారు.

## విద్యార్థులకు బిగ్ అలర్ట్.. పాఠశాల వేళల్లో మార్పులు



హైదరాబాద్: తెలంగాణలో పాఠశాలల వేళలను మారుస్తూ విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయాలకు అనుగుణంగా ఉన్నత పాఠశాలల సమయాల్లో మార్పు చేస్తున్నట్టు ప్రకటించింది. ఉన్నత పాఠశాల సమయాలను ఉదయం 9.30 నుంచి 9గంటలకు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 4.45కి బదులుగా 4.15 గంటలకు పని వేళలు ముగుస్తాయని వివరించింది. హైదరాబాద్, సికింద్రాబాద్లలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలులో ఉన్న పని వేళలు కొనసాగుతాయని తెలిపింది. జంట నగరాల్లో ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4గంటల వరకు పాఠశాలల పని వేళలు కొనసాగుతాయని తెలిపింది. ఈమేరకు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు.

## ప్రధాని మోదీకి ఎలన్ మస్క్ అభినందనలు..



టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ ఎక్స్ (ట్విటర్) ద్వారా ప్రధాని మోదీ కి అభినందనలు తెలియజేశారు. మైక్రో బ్లాగింగ్ సైట్ అయిన లో అత్యధిక సంఖ్యలో ఫాలోవర్స్ కలిగిన ప్రపంచ నాయకుడిగా నిలిచిన మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానిని ద్వారా 100 మిలియన్ల మంది (10 కోట్లు) అనుసరిస్తున్నారు. అత్యధిక మంది అనుసరించే ప్రపంచ నాయకుడు అయిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు అని ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు లో అత్యధిక సంఖ్యలో ఫాలోవర్స్ కలిగిన ప్రపంచ నాయకులలో ప్రధాని మోదీ తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉన్నారు. బైడెన్‌ను ఎక్స్‌లో 37 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. ఇక, ఆ తర్వాత పోప్ ఫ్రాన్సిస్ 18 మిలియన్ల ఫాలోవర్లతో మూడో స్థానంలో ఉండగా, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ 17 మిలియన్ల మంది ఫాలోవర్లను కలిగి ఐదో స్థానంలో ఉన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోకు 15 మిలియన్ల మంది అనుచరులు ఉన్నారు. ఆయన ఈ జాబితాలో ఐదో స్థానంలో నిలిచారు. గత మూడేళ్లలోనే ప్రధాని మోదీ ఫాలోవర్ల సంఖ్య దాదాపు 30 మిలియన్లు పెరిగింది. ఇక, దేశంలోని ఇతర నేతల సోషల్ మీడియా ఫాలోయింగ్ మోదీతో పోల్చుకుంటే చాలా తక్కువ. కాగా, గతంలో ట్విటర్ పేరుతో ఉండే మైక్రో బ్లాగింగ్ సైట్‌ను మస్క్ దక్కించుకుని దాని పేరును అని మార్చిన సంగతి తెలిసిందే.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న హుస్సేన్ సాగర్



విశ్వనగరానికి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా చెప్పుకునే హుస్సేన్ సాగర్ జలాశయం ప్రమాద కర స్థాయికి చేరుకుంది. చుట్టుపక్కల రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుని పరిసర ప్రాంతాల జనాలను భయపెడుతోంది. ఏ అర్థరాత్రి గట్టు తెగుతుందో అని దోమల్ గూడ,అశోక్ నగర్,గాంధీనగర్ వాసులు కలవరపడుతున్నారు. అయితే అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. అలాంటి పరిస్థితి వస్తే చుట్టుపక్కల ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామంటున్నారు. కాగా ఈ నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నామని..మూషీ నదిలో వదిలే ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు.

### పూర్తి స్థాయి నీటి మట్టం

వాస్తవానికి హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 513.41 మీటర్లు. ప్రస్తుతం అది 514.75 మీటర్లకు చేరుకుంది. గంటగంటకూ ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. పైగా శనివారం ఉదయం నుంచి భారీ వర్షాలు కురవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారు. హుస్సేన్ సాగర్ లో సీసీ కెమెరాల పర్యవేక్షణతో అధికారులు అప్రమత్తమయ్యారు. సూచిక బోర్డు వద్ద జీహెచ్ ఎంసీ సిబ్బంది వెయ్యి కళ్లతో కాపలా కాస్తున్నారు. ఒకప్పుడు నిజాం నవాబుల కాలంలో హుస్సేన్ సాగర్ జలాలను మంచి నీరుగా స్వీకరించేరు ప్రజలు. కాలక్రమంలో జనాభా పెరగడంతో డ్రైనేజీ వాటర్ సజావుగా పోయేందుకు నాలా ఏర్పాటు చేశారు. సిటీ మధ్యలో అనేక మలుపులు తిరుగుతూ నాలా నీరు హుస్సేన్ సాగర్ కు చేరుకుంటుంది.

### హుస్సేన్ సాగర్ శుద్ధి ఎప్పుడు?

చాలా కాలంగా హుస్సేన్ సాగర్ నీటిని శుద్ధి చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే ఈ ప్రతిపాదనలన్నీ కాయితాలకే పరిమితం అవుతూ వస్తున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు మారినా హుస్సేన్ సాగర్ మాత్రం ఎవరికీ పట్టనట్టు తయరయింది. చుట్టు పక్కల మాత్రం అద్భుతమైన శిల్పాలు, వనాలు, బూటు ప్రయాణాలు, మధ్యలో బుద్ధుడి విగ్రహం.. పర్యాటకులకు ఆకర్షణీయ కేంద్రంగా తయా రయింది. అయితే అప్పుడప్పుడు హుస్సేన్ సాగర్ లో వెలువడే దుర్గంధంతో పర్యాటకులు నానా అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు కూడా చుట్టుపక్కల ప్రాంతాల వాసులు భయాం దోళనలకు గురవుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి నిధులు డోకా



దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగినా ఖర్చు పెట్టే స్తోమత ఆ పార్టీకి ఉందా? ఆ పార్టీకి ఆదాయం భారీగా ఉందా? ఖర్చుల మాటేంటి? తెలంగాణలో ఏ ఇద్దరు రాజకీయ నేతలు మాట్లాడుకున్నా.. కారు పార్టీకి నిధుల సమస్య లేదని ఓపెన్‌గా చెప్పారు.. చెబుతున్నారు కూడా. ఇది ముమ్మాటికీ నిజమని తేలింది. తాజాగా 2022-23 ఏడాదికి దేశవ్యాప్తంగా ప్రాంతీయ రాజకీయ పార్టీలకు వచ్చిన నిధులు, వారి ఖర్చు పెట్టిన తీరు చూస్తుంటే.. బీఆర్ఎస్‌ది అగ్రస్థానం. 2022-23 ఏడాదికి సంబంధించి రాజకీయ పార్టీలకు వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలను బయట పెట్టింది అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ -ఏడీఆర్. ఆదాయం జాబితాలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర స్థానంలో నిలిచింది. ఆర్థిక సంవత్సరంలో కారు పార్టీకి 737.67 కోమట్ల రూపాయలు వచ్చినట్టు తేల్చింది. కేంద్ర ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తమ ఆదాయ, వ్యయ నివేదికలను సమర్పించాయి. దాని ఆధారంగా దాదాపు 39 ప్రాంతీయ పార్టీల వచ్చిన మొత్తంలో బీఆర్ఎస్‌కు వచ్చిన ఆదాయం 42 శాతానికి సమానంగా అభిప్రాయపడింది. అయితే ఖర్చు విషయంలో మూడో స్థానంలో నిలిచింది. కేవలం 57.47 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు ఆ రిపోర్టులో తేలింది ఖర్చు చేసిన టాప్-5 రాజకీయ పార్టీలను పరిశీలిద్దాం. బెంగాల్‌కి చెందిన అధికార టీఎంసీ పార్టీకి వచ్చిన ఆదాయం 333.45 కోట్ల రూపాయలు కాగా అందులో 181.18 కోట్లను ఖర్చు చేసి తొలి స్థానంలో నిలిచింది. అంటే వచ్చిన ఆదాయంలో ఖర్చు చేసింది కేవలం 37శాతం అన్నమాట. ఆ తర్వాత ప్లేస్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైఎస్ఆర్‌సీపీ 79 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు లెక్కలు చెబుతున్నాయి. 16 శాతం ఖర్చు చేసింది. థర్డ్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ నిలిచింది కేవలం 57 కోట్ల రూపాయలను ఖర్చులు చేసినట్టు తేలింది. దాదాపు 12శాతం అన్నమాట. ఖర్చులు పోను అత్యధికంగా 680 కోట్ల రూపాయలు మిగిలినట్టు ఏడీఆర్‌ఏ లెక్క. ఆ తర్వాత డీఎంకె -52 కోట్ల రూపాయలు 11శాతం, సమాజ్‌వాదీ పార్టీ-31 కోట్లరూపాయలు ఖర్చు చేసినట్టు తేలింది. అంటే దాదాపు ఆరున్నర శాతం అని లెక్కలు చెబుతున్నాయి.

### ఈ సారైనా కేసీఆర్ గళం అసెంబ్లీలో వినిపిస్తుందా?

39 ప్రాంతీయ పార్టీలకు వచ్చిన ఆదాయం 1740 కోట్ల రూపాయలు కాగా, అందులోని మొదటి ఐదు పార్టీల ఆదాయం 1541 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు తెలిపింది. పొరుగున ఉన్న కర్ణాటకలో జేడీఎస్ పార్టీకి ఆదాయం కంటే ఖర్చులు 490శాతం ఎక్కువగా ఉన్నాయని వెల్లడించింది. రాజకీయ పార్టీలకు వచ్చిన నిధులు కేవలం స్వచ్ఛంధ విరాళాలు, ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే ఆదాయం వచ్చిందనేది ఏడీఆర్ విశ్లేషణ.

# రెండు రోజులు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు..



వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసింది.. ఎంపీలతో 40 నిమిషాల పాటు భేటీ అయిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. వారికి వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించిన ఆయన.. వైసీపీ నాయకులు, కార్యకర్తల మీద దారుణంగా దాడులు జరుగుతున్నాయి. నుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట. వీడియో దృశ్యాలు చూస్తే.. ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయన్నారు. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషం.. రాజకీయ ప్రత్యర్థులకు, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది. రషీద్.. వైన్‌షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందని.. ఏదో బైక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణహత్యకు ముడిపెట్టే ప్రయత్నంచేస్తున్నారని మండిపడ్డారు.. మా కొడుకు ఏం తప్పుచేశాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. జగన్ ఉంటే.. మంచి జరుగుతుందని నమ్మడం మా తప్పు అవుతుందా? అని వాళ్లు ప్రశ్నిస్తున్నారని తెలిపారు.

### రాజకీయ పరిస్థితులు అడ్డుపడుతున్నాయి..

### త్వరలోనే అభివృద్ధి పనులు పట్టాలెక్కిస్తా..

ఇక, కొత్త ఎస్పీ వచ్చిన రెండు మూడురోజుల్లో ఘటనలు జరిగాయి. దీనికి ముందు ఉన్న ఎస్పీ మల్లికాగార్గ్‌ను ఉద్దేశపూర్వకంగా బదిలీచేశారు. ఇప్పటివరకూ 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారు.. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయి. హత్యలు, దాడులు చేయడానికి టీడీపీ వాళ్లకి లైసెన్స్ ఇచ్చినట్టుగా ఉంది అని మండిపడ్డారు వైఎస్ జగన్.. స్థానిక ఎమ్మెల్యేతో హంతకుడి ఫొటోలనుకూడా తల్లిదండ్రులు చూపారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారు.. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ప్లాన్‌చేసి దాడులు చేశారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారు. తప్పులు వారు చేసి తిరిగి మన పార్టీ వాళ్లమీద కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలి.. 15 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఉంది.. చంద్రబాబు ఆశించినట్టుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కలేరన్నారు.. జరుగుతున్న ఘటనలు ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయి. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచించారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదన్న ఆయన.. రేపు అసెంబ్లీ సమావేశాల్లో నిరస తెలుపుతాం.. మంగళవారం నాటికి ఢిల్లీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులు వస్తారు.. బుధవారం నాడు నిరసన తెలుపుతాం అన్నారు వైఎస్ జగన్. రాష్ట్రంలో జరిగిన దారుణాలన్నింటినీ కూడా దేశ ప్రజలకు చూపుతాం అన్నారు వైఎస్ జగన్.. ఈ విషయంలో మనతో కలిసి వచ్చే పార్టీలను కూడా కలుపుకుపోవాలి.. జరిగిన ఘటనలపై అందరూ గళమెత్తాల్సిన అవసరం ఉందన్న ఆయన.. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోం మంత్రుల పాయింట్ మెంట్లను కోరాను.. ఎవరు అధికారంలో ఉన్నా ఇలాంటి దాడులు మంచివికావు అన్నారు. అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీమీద దాడులు చేయడం అనేది ధర్మమా? ఇక ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుంది? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదు.. ప్రజాస్వామ్యం మనుగడకు పెద్ద దెబ్బగా భావించాలన్నారు. అన్ని పార్టీలకూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి.. రాష్ట్రంలో ఇవాళ జరుగుతున్న పరిస్థితులు ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు.. ప్రభుత్వాలు చేసే మంచి పనులు ఆధారంగా ఆ పార్టీ పరిస్థితులు ఉంటాయి.. బుధవారం ధర్నా అయిన తర్వాత లోక్‌సభ, రాజ్యసభలో రాష్ట్రంలో దారుణమైన, హింసాత్మక పరిస్థితులపైన గళం విప్పాలని ఎంపీలకు సూచించారు.. పార్లమెంటు దృష్టికి, దేశ ప్రజల దృష్టికి చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న దారుణాలను తీసుకు వెళ్లాలి.. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని వైఎస్ జగన్ ఆదేశించారు.. ఎంపీలంతా ఢిల్లీకి వెళ్లి వెంటనే ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని స్పష్టం చేశారు వైఎస్ జగన్.

# మళ్లీ పాత ప్లాన్ అమలుకు రెడీ




అడుగుపెడుతూనే టెలికాం రంగంలో సంచలనం సృష్టించింది జియో. ప్రారంభంలో ఉచితంగా.. ఆ తర్వాత చాలా తక్కువ ధరకే అన్‌లిమిటెడ్ కాలింగ్, ఇంటర్నెట్ డేటాను కస్టమర్లకు అందిస్తూ.. తన వైపు తిప్పుకుంది. జియో దెబ్బకు అప్పటి వరకు ఈ రంగంలో దూసుకుపోతున్న ఎయిర్‌టెల్ మిగతా కంపెనీలకు భారీ షాక్ ఇచ్చింది. జియో దెబ్బకు అవి కూడా దిగి వచ్చాయి. తమ రీఛార్జ్ ప్లాన్స్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఇక జియో ఎంట్రీ నుంచి ఈ ఏడాది జూలై వరకు దేశ ప్రజలు అతి తక్కువ ధరకే అన్‌లిమిటెడ్ కాలింగ్, డేటాను ఎంజాయ్ చేశారు. కానీ తాజాగా జియో తన రీఛార్జ్ ప్లాన్స్ ధరలను భారీగా పెంచిన సంగతి తెలిసిందే ఒక్కో ప్యాక్ ధర మీద 12-25 శాతం వరకు పెంచి.. కస్టమర్ల జేబుకు చిల్లు పెట్టింది. ఆ తర్వాత మిగతా టెలికాం కంపెనీలు అనగా.. ఎయిర్‌టెల్, వీఐ కూడా తమ రీఛార్జ్ ప్లాన్స్ ధరలను పెంచాయి. రీఛార్జ్ ప్లాన్ ధరల పెంపుతో.. యూజర్ల నుంచి తీవ్ర అసంతృప్తిని ఎదుర్కొంటున్న రిలయన్స్ జియో, వారిని సంతృప్తి పరచడానికి కాస్త దిగివచ్చింది. పాత ప్లాన్‌ను తిరిగి తీసుకువచ్చింది. ఇంతకు అది ఏది అంటే.. రూ.999 ప్లాన్. కస్టమర్లను శాంతింపజేయడానికి జియో.. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌ని మళ్లీ తిరిగి ప్రవేశపెట్టింది. ఎక్కువ మంది రీచార్జ్ చేసుకునే రూ.999 ప్లాన్ ధరను జూలై 3న రూ.1,199కి పెంచింది. అయితే దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో.. పాత ప్లాన్‌ను తిరిగి తీసుకువచ్చేందుకు రెడీ అయ్యింది. తాజాగా కొన్ని సవరించిన ప్లాన్ ఫీచర్లు, ప్రయోజనాలతో పాత ప్లాన్‌ను మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చింది జియో. కొత్త రూ. 999 ప్లాన్‌లో అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, దాని పొడిగించిన వ్యాలిడిటీ. పాత ప్లాన్‌లో ఇది 84 రోజులు ఉండగా కొత్త ప్లాన్‌లో ఇది 98 రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. అంటే 14 రోజులు అదనపు వ్యాలిడిటీ లభిస్తుందన్నమాట. అయితే కొత్త ప్లాన్‌లో రోజువారీ డేటాను తగ్గించేశారు. గత ప్లాన్‌లో రోజుకు 3జీబీ డేటా లభిస్తుండగా కొత్త ప్లాన్ రోజుకు 2జీబీ డేటాను అందిస్తుంది. డేటా పరిమితి తగ్గినప్పటికీ దీంతో 5జీ డేటాను ఆనందించవచ్చు. ఇక రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఫీచర్లు ఉన్నాయి. దీనికి పోటీగా ప్రత్యర్థి టెలికాం ఆపరేటర్ ఎయిర్‌టెల్ కూడా రూ.979 ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లను అందిస్తుంది. అలాగే ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే అపరిమిత 5జీ డేటాను ఆనందించవచ్చు. ఇక ఎయిర్‌టెల్ తీసుకువచ్చిన 979 ప్లాన్‌లోని అదనపు ప్రయోజనం ఏమిటంటే దీన్ని రీఛార్జ్ చేసుకుంటే.. 56 రోజుల పాటు అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ఉచితంగా పొందవచ్చు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com